సంపుటం 11 సంచిక 284 స్థాపితము 1925 రజిష్టరు H నం 45

గోలకొండపత్రిక

హైదరాబాద్ 13-9-1958 శనివారం సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం. ఏ 4 పేజీలు 7 నయాపైసలు

వ్యాపారులమని మోసంచేసిన వ్యక్తులు

హైదరాబాద్, సెప్టెం 12: వ్యాపారులమని చెప్పుకొని రాయిపూర్ నుండి హైదరాబాద్ వచ్చి ప్రత్తి వ్యాపారం ప్రారంభించి రెండు ఫోర్డరీ చెక్కుల్ని జారీచేసి పంజాబ్ నేషనల్ బ్యాంక్ నుండి రు. 70,000 తీసుకొనిపోయిన జమునదాస్ అగర్వాల్, గిరిధర్ గోపాల్ అనే వారికై మధ్యప్రదేశ్ పోలీసులు గాలిస్తున్నారు. వారు గత జనవరిలో హైదరాబాద్ వచ్చి ముక్తియార్ గంజిలో బసచేసి ఒక స్థానిక వ్యాయవాదితో స్నేహం చేసుకొని అతనిద్వారా ఆంధ్రా బ్యాంక్ (హైదరాబాద్)లో అకౌంట్ను తెరచి, బ్యాంక్ అధికారులలో విశ్వాసాన్ని కల్గించి, ఆ అకౌంట్ ద్వారా పంజాబ్ నేషనల్ బ్యాంక్లో రు. 70,000 లను తీసుకొన్నారు.

తపతీనదిలో బోటుమునిగి 11 గురిమృతి

సూరత్, సెప్టెం 12: నేడు తపతీనదిలో 33 మందిని తీసుకొని వెళుతున్న బోటు మునిగిపోగా 11 గురు చనిపోయారు. గాలిగి బోటు దారితప్పి కొత్తగా నిర్మించబడుతున్న వంతెనకు గ్రుద్దుకొని మునిగిపోయింది. 27 గురిని రక్షించారు. ఐదు మృతదేహాలు దొరికినవి. అందు ఇద్దరు స్త్రీలు, ఒక బాలుడు ఉన్నారు. కల్టర్ డి ఎస్. పి మున్నగు అధికారులు ఆ ప్రదేశానికివెళ్ళి చూశారు.

100915

జాతికి వెన్నెముక అయిన రైతుల స్థితిగతుల్ని బాగుపర్చాలి

పంట, పశువుల భీమాను ప్రవేశపెట్టాలని ముఖ్యమంత్రి అభ్యర్థన

ఆంధ్రప్రదేశ్ కర్షక ప్రథమ మహాసభకు ప్రారంభోత్సవం

అధికోత్పత్తిని సాధించడమే నేడు ముఖ్యసమస్య అని డా॥ దేశ్‌ముఖ్ వివరణ

హైదరాబాద్, సెప్టెంబరు 12

వ్యవసాయ ఆదాయంపై పరిమితిని నిర్ణయించడంలో సరియైన విధంగా వ్యవహరించాలనీ, తిండి గింజల ఉత్పత్తికి కర్షకుడు గైకొనే కృషిని గమనించాలనీ కేంద్ర ప్రభుత్వ సహకార మంత్రి డా॥ పంజాబ్‌రావు దేశ్‌ముఖ్ నేడు ఆంధ్రప్రదేశ్ కర్షకుల ప్రథమ మహాసభకు అధ్యక్షత వహిస్తూ కోరారు.

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి మహాసభను ప్రారంభిస్తూ నిర్లక్ష్యం చేయబడిన రైతులపట్ల అధికశ్రద్ధ వహించాలనీ పంట, పశువుల భీమాను ఏర్పాటు చేయాలనీ అన్నారు.

డా॥ పంజాబ్‌రావు దేశ్‌ముఖ్ తన అధ్యక్షోపన్యాసంలో రైతులు సంస్థగా ఏర్పడి ప్రభుత్వంతో సహకరిస్తూనే తమ హక్కుల్ని సాధించుకోవాలని అన్నారు. రైతుల పరిస్థితిని బాగుపర్చడానికి అవకాశాలుండాలి. క్రెడిట్ సౌకర్యాల్ని కల్పించాలి. దురదృష్టవశాత్తూ సహకార సంఘాలు గత 50 సంవత్సరాలుగా సైతం డిమాండ్ల లో శిశాతాన్నికూడ తీర్చలేక పోతున్నవి. ఈ మహాసభ యిట్టి సమస్యల్ని పరిశీలించి పరిష్కారమైన సూచనలు చేయాలి. రైతు సమస్యల పరిష్కారానికి మార్గాల్ని రూపొందించాలి, ఆంధ్రప్రదేశ్‌లో ఫార్మర్స్ ఫోరంకు అధమం 2,000 మందినైనా సభ్యుల్ని చేర్పించాలని అఖిలభారత ఫార్మర్స్ ఫోరం అధ్యక్షుడు కూడ అయిన డా॥ దేశ్‌ముఖ్ అన్నారు.

నేడు ముఖ్యంగా కావలసినది అధికాహారోత్పత్తి అని ఆయనన్నారు. అధిక ధరలు ప్రజలకు కొంత యిబ్బందిని కల్గించినా ధాన్యం ధరల్ని తగ్గించడంవలన తన పరిమిత ఆదాయంతో కర్షకుడు అధికోత్పత్తిని సాధించే సమర్థతను కోల్పోకూడని గుర్తుంచుకోవాలి.

భూములులేనివారికి భూములిస్తే వాటిపెట్టుబడి పెట్టి పంటపండించలేరని ఆయనన్నారు. ప్రభుత్వం, కమ్యూనిటీ అభివృద్ధి, ఎన్.ఇ.ఎస్. బ్లాకులతో సహకరించి దేశంలోఅధికోత్పత్తిని సాధించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

శ్రీ నీలం సంజీవరెడ్డి తన ప్రారంభోపన్యాసంలోరైతుల్ని ఎదుర్కొంటున్న సమస్యల్ని పరిష్కరించే విషయమై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ విధానాల్ని పరిశీలించాలనే అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. వ్యవసాయేతర రంగాల్ని ప్రోత్సహించే ప్రస్తుత విధానం మారాలి. దేశానికి వెన్నెముక అయిన వ్యవసాయ జవాభాసుఖంగా ఉండటం అవసరమన్నారు. తమ అభిప్రాయాల్ని నివేదించడానికి సరియైన విధంగా కర్షకులు సంఘటితం కావలసిన అవసరంఉన్నదన్నారు.

ఇతర రంగాలలో అందరికీ భీమా ఉండగా రైతులకేలేదని ముఖ్యమంత్రి అన్నారు. కేంద్రం ఈవిషయమై శ్రద్ధ గైకొనాలన్నారు.

భూమి పరిమితి నిర్ణయించిన తరువాత యితర ఆదాయాలకు కూడా పరిమితుల్ని నిర్ణయించాలని రైతులు కోరడం న్యాయమన్నారు. కేంద్రం వెంటనే యితర రంగాలకు కూడా ఆదాయపరిమితిని నిర్ణయించే ప్రయత్నం చేయాలన్నారు. రైతుబాధకు లోనయితే ప్రమాదకర ఫలితాలు కలుగుతాయన్నారు.

వ్యవసాయ కూలీలకు కూడ పట్టణ కార్మికులకువలె నష్టపరిహారం ప్రావిడెంట్ ఫండ్ మున్నగు సౌకర్యాలుండాలని ఆయనన్నారు.

భూమి పరిమితిగా రు. 5,400 ఆదాయం వచ్చేదానిని నిర్ణయించడం చాల ఎక్కువనే అభిప్రాయాన్ని ఖండిస్తూ అది సెలే కు రు. 450 ఆదాయాన్నె యిస్తుందనీ, యితర ఉత్పత్తి రంగాలలో ఆదాయంతో పోల్చితే యిది చాల తక్కువనీ ముఖ్యమంత్రి అన్నారు.

డా॥ దేశ్‌ముఖ్ 1956-57 లోని పంటల పోటీలో గెలుపొందిన వారికి బహుమతుల్ని పంచారు.

హైదరాబాద్ ఫార్మర్స్ యూనియన్ ఉపాధ్యక్షుడు శ్రీ జె. రఘోత్తమరెడ్డి, (ఎం.ఎల్.సి.) వందన సమర్పణం గావించారు. [ఎ ఎన్.ఎస్.]

భూమి పరిమితిని నిర్ణయించడం నష్టకరమని శ్రీ తిమ్మారెడ్డి

గ్రామాలలో సమష్టి కుటుంబ వ్యవస్థ విచ్ఛిన్నమై పోతుందని వ్యవసాయమంత్రి అభిప్రాయం

హైదరాబాద్, సెప్టెం 12

వ్యవసాయ కమతాలపై పరిమితిని నిర్ణయించే విధానంవలన విద్యావంతులైన ఉత్సాహవంతులు తమ భూములు విడచి నగరాలకు తరలిపోయే ప్రమాదం ఉన్నదనీ, దానివలన సేద్యంలో నాయకత్వం కొరవడుతుందనీ వ్యవసాయ మంత్రి శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి నేటి సాయింత్రం ఎగ్జిబిషన్ క్లబ్ లో ప్రారంభమైన ఆంధ్ర ప్రదేశ్ కర్షకుల ప్రథమ మహాసభకు హాజరైన ప్రతినిధులకు ఆహ్వాన సంఘ అధ్యక్షుని హోదాలో స్వాగతం చెబుతూ వెలిబుచ్చారు.

భూమి పరిమితిని నిర్ణయించడం వలన గ్రామాలలో సమష్టి కుటుంబ విధానం నాశనమైపోయే దారుణ ఫలితం కలుగుతున్నదని కూడ ఆయనన్నారు.

పారిశ్రామిక కార్మికులు లేక పట్టణ ప్రజలవలె కర్షకులు సంఘాల్ని రూపొందించుకొని తమ ప్రయోజనాల రక్షణకు ఆందోళన కరమైన వైఖరిని అవలంబించడం లేదని ఆయనన్నారు. తమ సమస్యల పరిష్కారానికై ప్రభుత్వానికి నివేదించేందుకు అట్టి వ్యవస్థను నెలకొల్పడం ఈ మహాసభ ఆశయమని శ్రీ తిమ్మారెడ్డి అన్నారు.

రైతుకు కిట్టుబాటయ్యే ధరను గ్యారంటీ చేయాలని ఆయనన్నారు. రైతులు వ్యవసాయాభివృద్ధికిగాను ఎక్కువ డబ్బును నిల్వచేయడంపైనే మన అభివృద్ధి ఆధారపడి ఉందని ఆయనన్నారు.

రైతుకు వచ్చే లాభాలు తిండి గింజల ధరలపైనే ఆధారపడి ఉండునని పేర్కొంటూ, ప్రభుత్వం, రిజర్వు బ్యాంక్‌లాటి దానిసంస్థలు వ్యవసాయ ఉత్పత్తుల ధరల్ని తగ్గించాలనే ప్రయత్నిస్తూ ఉంటాయని ఆయన ఫిర్యాదు చేశారు.

వ్యవసాయ పద్ధతుల సమర్థతను హెచ్చించినప్పుడే తిండిగింజల ధరల్ని తగ్గించాలని ఆయనన్నారు.

పారిశ్రామిక, వ్యాపార రంగాలలోని ప్రజలు బాగాసంపాదిస్తుండగా గ్రామీణ ప్రజలు దారిద్ర్యంతో అలమటించడం పోవలిసంలో భాగంకాజాలదని ఆయనన్నారు.

ఆర్థిక వ్యవస్థలోని వివిధ రంగాలకు సమాన అవకాశాలు లభించేటట్లు ప్రభుత్వ విధానాలు రూపొందించబడాలని ఆయనన్నారు. పెట్టుబడిలేక సేద్య సౌకర్యాలు పూర్తిగా వినియోగించుకోబడటం లేదని ఆయనన్నారు. భూమి సారవంతంగాని ప్రదేశాలలోనూ, సేద్యపు సౌకర్యాలు అంతగా లేని ప్రదేశాలలోనూ పన్నుల్ని తగ్గించాలనీ, ఉత్పత్తికి సబ్సిడీ యివ్వాలనీ మంత్రి సూచించారు.

క్రిడిట్ సంస్థలు వ్యవసాయంతో సంబంధంలేనివారిచేతులలో ఉన్నందున ఆరోగ్యకరమైన సహకారోద్యమాభివృద్ధికి అవరోధంగా ఉన్నదని ఆయనన్నారు.

సహకార ఉద్యమంలో సమర్థవంతమైనపని జరగడంలేదని సహకార సేద్యంపై మంత్రి అభిప్రాయం వెలిబుచ్చారు. సహకార సేద్యం ఉపయోగకరం కావాలంటే గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ నాయకత్వం అభివృద్ధిచెందాలన్నారు.

ఇండో-పాక్ ప్రధానుల చర్చలు

సంతృప్తికరంగా జరిగినవని నెహ్రూ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 12

తాను పాకిస్తాన్ ప్రధాని ఫిరోజ్ ఖాన్ నూన్‌తో జరిపిన చర్చల విషయమై ప్రధాని నెహ్రూ నేడు లోకసభలో ఒక ప్రకటనచేస్తూ చర్చలు సంతృప్తికరంగా ముగిసినవన్నారు.

కాశ్మీర్, తంగమణి కోరికపై ఈ ప్రకటనచేసిన శ్రీ నెహ్రూ రెండు రోజులచర్చల అనంతరం ఇండో-పాక్ సరిహద్దుల విషయమై గైకొన్న నిర్ణయాలలో కొన్ని ప్రాంతాలమార్పిడి ఒక ముఖ్యాంశమన్నారు. కొన్నికేసులలో ఇండియా లాభపడింది. మరికొన్నిటిలో పాకిస్తాన్‌కు ప్రయోజనం కలిగింది.

ఉభయ దేశాల మధ్య ఉద్రిక్తతకు దారితీసిన అనేక సమస్యలు పరిష్కరించబడినవని ఆయనన్నారు. అయితే పశ్చిమ సరిహద్దు విషయమై ఏమీ నిర్ణయించ లేదనీ, వాటి విషయమై మరొకరికి లేక ట్రిబ్యునల్‌కు నివేదించడం మినహా మరో మార్గం లేదనీ నెహ్రూ అన్నారు.

రాజ్యాంగ సమస్య

ఇండో-పాక్ మధ్య సరిహద్దుల మార్పిడి పార్లమెంట్ ఆమోదం లేకుండా జరగరాదని నేడు లోకసభలో మాజీమంత్రి శ్రీ మహావీర త్యాగి ప్రశ్నించారు. ఈ విషయం తనకు తెలియదనీ అవసరమైతే అలా చేయమని న్యాయశాఖా మంత్రిని కోరుతానని ఆయనన్నారు. అయితే ఒప్పందాన్ని అమలు గౌరవించాలన్నారు. ఈ ఒప్పందంపై చర్చ జరగాలనే శ్రీ రఘువీర్ సింగ్ [కాం] సూచనను నెహ్రూ వ్యతిరేకించారు.

మంత్రి ఆత్మ విమర్శ

హైదరాబాద్, సెప్టెం 12

కేంద్ర సహకార మంత్రి డా॥ పంజాబ్ రావు దేశ్‌ముఖ్ నేటి సాయింత్రం ఎగ్జిబిషన్ గ్రౌండ్సులో జరిగిన ఆంధ్రప్రదేశ్ కర్షకుల ప్రథమ మహాసభకు అధ్యక్షత వహిస్తూ ఢిల్లీ సెంట్రల్ రిజర్వుబ్యాంక్ లో వెలకు రు. 95 శాతం తెచ్చుకొని చప్రాసీల పట్ల అసూయపడి స్థానాల్ని మార్చుకోడానికి యిష్టపడే వ్యవసాయదారులున్నారన్నారు. వ్యవసాయం చాల ఆనందకరమైన లాభసాటి వ్యాపారం అనుకొనేవారికి యిది కమువివ్వ కాగలదు

తిండి గింజల ధరలు ఎక్కువనే ముందు రైతుకష్టాన్ని గుర్తించాలంటూ ఆయనలాఅన్నారు.

ఆత్మ విమర్శ చేసుకొంటూ: "నాకు నెలకు రు 2,250 జీతం వస్తున్నది. కాని చాల యిబ్బందికర పరిస్థితులలో రైతులేనే పరికరాలే ఎక్కువ పని చేసేమి చేస్తున్నాను? ఎంత శక్తిని వినియోగించి కష్టపడుతున్నాను?" అన్నారు.

[యు పి ఐ.]

మున్సిపల్ కార్మికులకు నగర భత్యం మంజూరి

రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం

హైదరాబాద్, సెప్టెం 12

హైదరాబాద్, సికింద్రాబాద్ కార్పొరేషన్లు, నగరాభివృద్ధి ట్రస్టు, (సికింద్రాబాద్) పనివారికికూడ వారి నెలసరి జీతాలు రు. 200కు మించకుంటే నగరభత్యం రు. 6 యివ్వాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించినది.

నీటి సరఫరా పథకాలు

రు. 7 లక్షలు, రు. 4 24 లక్షల ఖర్చుతో శ్రీశైలం, భద్రాచలం యాత్రిక కేంద్రాలలో మంచినీటి సరఫరా పథకాల్ని త్వరలోనే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపడుతుంది.

పారిశ్రామిక రక్షణ మ్యూజియం

పారిశ్రామిక రక్షణ మ్యూజియంలో ఒక ఉత్పత్తి సంస్థను నెలకొల్పి దాని పేరును పారిశ్రామిక రక్షణ మరియు ఉత్పత్తిసంస్థ అని మార్చాలని ప్రభుత్వం నిర్ణయించినది. ఇది ఫ్యాక్టరీల చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫీసులో ఉంటుంది.

"భలేమంచి చౌకబేరము!"

ఇండియాలో పెట్టుబడులకు 'ఇది మంచి సమయమని' మురార్జీ ప్రచారం

న్యూయార్క్, సెప్టెంబర్ 12

భారత దేశంలో విదేశీ పెట్టుబడులకు చక్కని వాతావరణం ఉన్నదని భారత దేశ ఆర్థికాభివృద్ధి ప్రణాళికల విజయంపట్ల తమకు ఈషన్మాత్రం సంశయం లేదని మురార్జీ దేశాయి ఇక్కడ పేర్కొన్నారు.

వాణిజ్య పరిశీలకుల అమెరికన్ దూరప్రాచ్య కౌన్సిల్ తమకు ఇచ్చిన విందు సందర్భంగా మాట్లాడుతూ భారత ఆర్థిక మంత్రి, భారత దేశపు 40 కోట్ల ప్రజల ఆర్థిక పరిస్థితుల బాగు చేయడానికి ప్రారంభించబడే వివిధపరిశ్రమలలో పెట్టుబడులు పెట్టడానికి మంచిఅవకాశాలున్నాయని ఇండియా విదేశీ పెట్టుబడుల ఆహ్వానింపగలదని వివరించారు. ప్రజాస్వామ్యవిధానంలో పారిశ్రమికస్వాతంత్ర్యాలకు భారతదేశంలో రక్షణ కలదన్నారు.

భారతదేశం లక్షిస్తున్న సోషలిస్టు సమాజవ్యవస్థ దారిద్ర్య నిర్మూలనానికి కాని సిరిసంపదల నిర్మూలనకు కాదని అన్నారు వీరు.

భారతదేశం పరిశ్రమల జాతీయం చేయదలవడం లేదని యునైటెడ్ స్టేట్సులో వ్యాపించిన వదంతుల ఖండించారు జాతీయీకరణ మా తత్వం కాదు మా ఇతరంగిక విధానాల్లో ఒకభాగం కాదు. పబ్లిక్ రంగంలోని పరిశ్రమలందుగూడా ప్రైవేటు పెట్టుబడులకు అవకాశం ఉన్నదన్నారు

ఇండియాలో ఈ దిగువ పరిశ్రమలందు విదేశీ పెట్టుబడులకు మంచి అవకాశం గలదని మొరార్జీ దేశాయి తెలిపారు.

కాగితం తయారీ, అల్యుమినియం, మైకా, బాక్సైట్, ప్లాస్టిక్ క్షామగ్రి తయారీ, అద్దకం, విద్యుచ్ఛక్తి పరికరాలతయారీ, భారతదేశంలోవాణిజ్య వ్యాపారాలకు మార్కెట్ విస్తృతంగా ఉన్నదన్నారు.

ఎం.యెడ్. ఉపాధ్యాయుల కన్వెన్షన్

సికింద్రాబాద్, సెప్టెంబరు 12

తెలంగాణా ప్రాంతంలోని విద్యాశాఖలో పనిచేయుచున్న ఎం. యెడ్. ఉపాధ్యాయుల కన్వెన్షను హైదరాబాదు జిల్లా టీచర్సు యూనియన్ తరపున కార్యాలయము యెదుట మున్న కొత్తయెల్లియ్య దేవాలయములో (సోమసుందరంబిధి) 14 వ తేదీ ఉదయము 9 గంటలకుజరుగును. వ్యక్తిగతముగా ఆహ్వానించుటకు,అడ్రసులు యిత్యాది తెలియనందువలన, యీప్రకటన వ్యక్తిగత ఆహ్వానముగ పరిగణింపుమని కన్వీనరు శ్రీ పి. వి. రామకృష్ణారావు (జిల్లాశాఖ అధ్యక్షులు) కోరుచున్నారు కన్వెన్షను ముగిసినపిమ్మట తేనీటివిందుజరుగును.

రెవిన్యూ శాఖామాత్యులు

శ్రీ కళా వెంకటరావుగారు సెప్టెంబరు 18 వ తేదీ రాత్రి 8-45 గంటలకు విజయవాడ, గుంటూరు ప్రాంతాల పర్యటనకు బైలుదేరుతారు. తిరిగి వారు 16 వ తేదీ ఉ 6-25 గంటలకు హైదరాబాద్ వస్తారు.

పెకింగ్‌పై దాడిని మాపై దాడిగా భావిస్తాం

యునైటెడ్ స్టేట్సుకు సోవియట్ ప్రధాని హెచ్చరిక

మాస్కో, సెప్టెం 12

సోవియటు ప్రధాని కృశ్చేవ్ నిన్న స్టాలిన్‌గ్రాడ్‌లో పెద్ద బహిరంగ సభలో ప్రసంగిస్తూ ఫార్మోజా వివాదం సందర్భంగా ప్రజాచైనాపై ఏదైనా దాడిజరిగిన సోవియటు యూనియన్ అది తనపైన దాడిగానే భావించగలదని హెచ్చరించారు.

సమావేశంలోని ప్రజలు కృశ్చేవ్ ప్రకటనకు హర్షధ్వానాలుచేస్తూ సమర్థించారు. "సోషలిస్టు దేశాలమధ్య గల స్నేహమే మనకు బలము. ప్రజాచైనా సోవియటు యూనియన్‌ల స్నేహం దృఢతరమైనది. శాంతికొరకై ఈ రెండు దేశాలు మరింత సన్నిహితం కాగలవు".

రాష్ట్రాలనుండి జడ్జీలు కాదగ్గవారి జాబితాలు

లోకసభలో ప్రశ్నోత్తరాలు

న్యూఢిల్లీ, సెప్టెం 12

హైకోర్టు న్యాయమూర్తులుగా నియమించబడదగిన వారినిజుడీషియల్ ఆఫీసర్లు న్యాయవాదుల నుండిపరితమతమ ప్రధాన న్యాయమూర్తులతో సంప్రదించి ఒక జాబితాగా తయారు చేసి కేంద్రానికిపంపవల్సిందిగా రాష్ట్రాలకు ఆదేశం పంపినట్లు నిన్న లోకసభలో హోంమంత్రి శ్రీ గోవింద వల్లభపంత్ తెలిపారు. ఈ జాబితాను భారత ప్రధాన న్యాయమూర్తితో సంప్రదించి కేంద్రం ధృవపరుస్తుంది. ఇప్పటికి ఇవి పశ్చిమ బెంగాల్, ఒరిస్సా, మధ్యప్రదేశ్, మద్రాసు, జమ్ము-కాశ్మీర్‌లనుండి జాబితాలు కేంద్రానికి చేరాయట.

మాచ్‌ఖండ్ కార్మిక సమ్మె

17 రోజులనుండి సాగుతున్న వైనం

హైదరాబాద్, సెప్టెం 12

మాచ్‌ఖండ్ హైడ్రో ఎలక్ట్రిక్ పవర్ హౌస్‌లోని పనివారు సమ్మె ప్రారంభించి నేటికి 17 రోజులైనా యింకా ఎట్టి పరిష్కారమూ సాధ్యం కాలేదు. ఒరిస్సా ప్రక్కన (కుడి) పని చేసే పనివారు మాత్రం నిన్న పనిలో ప్రవేశించారు

కాలిదేడు సీతారాం మైకా గనులలోని 500 మంది పనివారు యిటీవల తమ సహచరులు 18 గురిని తొలగించినందుకు నిరసనగా నిన్న సమ్మె చేశారు

బొంబాయి సమ్మెదార్ల పై పోలీసు కాల్పులు

12 గురికి తీవ్రగాయాలు: ఏరీపాల కాలనీకి చెందిన వెయ్యిమంది కూలీల సమ్మె

బొంబాయి, సెప్టెం 12

బొంబాయికి 20 మైళ్ళ దూరంలోగల ఏరీపాల కాలనీలో ఉద్రిక్తులైన వ్యవసాయ కూలీలపై పోలీసులు కాల్పులు సాగించగా 12 గురు గాయపడినారు. గాయపడిన వారందరినీ వెంటనే సియన్ ఆసుపత్రిలోచేర్చారు.

పోలీసులు అంతకుముందు లాఠీఛార్జి, బాష్పవాయు ప్రయోగం చేసినా ఫలితం లేకపోయింది. పరిస్థితి అదుపులో లేకపోయేసరికి ఆత్మరక్షణకై వారు కాల్పులు జరిపారు.

ఏరీకాలనీలో సుమారు వెయ్యిమంది వ్యవసాయ కూలీలు పోలీసులపై రాళ్ళవర్షం కురిపించగా 12 గురు కానిస్టేబిల్స్, ఏడుగురు ఆఫీసర్లుగాయపడినారు. అందు యిద్దరికి తీవ్ర గాయాలు కాగా ఆసుపత్రిలో చేర్చారు కానీ ఆఫీసర్లు యిద్దరిని కూడ ఉద్రిక్త ప్రజలు గోరెగాన్ వద్ద కొట్టారు.

సమ్మెచేస్తున్న వ్యవసాయ కూలీలు నగరానికి పాల సరఫరా, కాలనీకి పళ్ళుగ్రాసం, తదితర వస్తువుల సరఫరా జరగకుండా నిరోధించడానికిగాను వాహనాల్ని అడ్డుకోగా ఈ యిబ్బంది ఏర్పడింది. పోలీసులు వారిని నిరోధించగా రాళ్ళు రువ్వారు.

సుమారు వెయ్యిమంది గడ్డికోసే కూలీలు తమ సర్వీసు పరిస్థితుల్ని బాగుచేయాలని కోరుతూ నేటి ఉదయం సమ్మెచేశారు. వారు గత 11 సంవత్సరాలుగా రోజు వారి కూలిపై పనిచేస్తున్నారు. సుమారు 100 మంది స్త్రీలు కాలనీ ప్రధాన గేట్లపై పండుకొని వాహనాల రాకపోకల్ని నిరోధించగా వారిని తొలగించడానికి బొంబాయినుండి ఆడపోలీసుల్ని పిలిపించారు. ఈ సందర్భంలో 100 మంది స్త్రీ పురుషుల్ని అరెస్టుచేశారు.

.....

అదిలాబాద్ జిల్లా వరదబాధితుల సహాయకమిటీ

అదిలాబాద్, సెప్టెంబర్ 12

28 గురు పశ్చులుగల అదిలాబాద్ జిల్లా వరదబాధితుల సహాయకమిటీకి ఆశన్న ఎమ్. పి అధ్యక్షతన గత సోమవారం ఇక్కడ ఏర్పడినది.

కలక్టర్ ఈ కమిటీ ప్రారంభక సమావేశంలో మాట్లాడుతూ తన ఆవశ్యకతను వరదలవల్ల కలిగిన నష్టాన్ని వివరించారు.

.....

ఆడదొంగల అరెసు

హైదరాబాద్, సెప్టెంబర్ 12

మీర్ చౌక్ ప్రాంతములో తమ పొరుగున ఉన్న గణపత్‌లాల్ అనే వ్యాపారి యింటిలోకి బ్రద్దలుకొట్టి లోపల ప్రవేశించి రు. 3 250 కరెన్సీ నోట్లు అపహరించిన వెంకటమ్మ, బాలమ్మ అనే స్త్రీలను పోలీసులు అరెస్టుచేశారు. ఆడబ్బంతా వారిదగ్గర దొరికింది.

.....

బలార్షా - కాజీపేట లైనులో రైళ్ళు

రాకపోకల పునః ప్రారంభం

హైదరాబాదు, సెప్టెం 12

కాజీపేట - బలార్షా సెక్షన్ లో రైళ్ళ రాకపోకలు నేటి మధ్యాహ్నం 12 30 గంటలనుండి పునఃప్రారంభించబడినవి. ఉత్తరానికివెళ్ళే 15 అప్ జి. టి. ఎక్స్‌ప్రెస్ ముందుగా వెళ్ళింది.

ఆచార్య ఎన్. జి. రంగా

పబ్లిక్ అకౌంట్స్ కమిటీ అధ్యక్షుడుగా నియామకం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 12

ఆచార్య ఎన్.జి రంగాను, శ్రీటి. ఎన్ సింగ్ స్థానంలో పార్లమెంట్ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ అధ్యక్షుడుగా లోకసభ స్పీకర్ శ్రీఅనంతశయనం అయ్యంగార్ నేడునామినేట్ చేశారు.

శ్రీ టి ఎన్.సింగ్ ప్లానింగ్ కమిషన్ సభ్యుడిగానియమించబడి పదవిని అలంకరించడానికి రాజీనామాయిచ్చారు.

.....

క్విమోయ్‌పై ఫిరంగి కాల్పులు

హైదరాబాద్, సెప్టెం 12

నిన్న తైవానకిగడ్డమీదికిక్విమోయ్ దీవులపై కాల్పులిచ్చిన ఫిరంగుల వల్ల ఇరువది మంది కోమిన్‌టాంగ్ అధికారులు ఇతరులు గాయపడినారని తెలుపబడుచున్నది కమ్యూనిస్టు తైవాన్ ఫిరంగులు నిన్న మొత్తం 60 వేల గుండ్లు పేల్చినవి

.....

లక్ష్మీకాంతమ్మ పదయాత్రి ప్రారంభం

ఖమ్మం, సెప్టెంబర్ 12

శ్రీమతి టి లక్ష్మీకాంతమ్మ (ఎం ఎల్.ఏ) తన నియోజకవర్గంలో 7 రోజుల పదయాత్రను నేడు ప్రారంభించారు

నియోజకవర్గ ప్రజలు తమయిబ్బందుల్ని తెలియజేయడానికి ఆమె వెలకొల్పిన 'గ్రీవెన్సెస్ ఆఫీసు"కు అనేకమంది పరిశ్రమలమంత్రి శ్రీ అనంతశయనం అయ్యంగార్ మొన్న బుధవారంనాడు ప్రారంభోత్సవం చేశారు

ఆ యిబ్బందుల్ని తొలగించడానికి శ్రీమతి లక్ష్మీకాంతమ్మ అతడునాత అయా అధికారుల్ని కలుసుకొంటారు.

(ఎ ఎన్ ఎస్.)

భారత క్రికెట్ కంట్రోలు బోర్డు

సెప్టెంబర్ 21 న నగరంలో సమావేశం

హైదరాబాద్, సెప్టెంబరు 12

ఇండియా క్రికెట్ కంట్రోలుబోర్డు సెప్టెంబర్ 21 న హైదరాబాద్‌లో సమావేశమై కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకొని కొన్ని యితర అంశాల్ని తీసుకుంటుంది.

.....

కడపటి వార్తలు

మార్కసెషన్ కూపన్లు మరు కొన్నట్లయితే
ఉత్తమమైన క్లీనింగ్‌తోబాటు అరోజే
సర్వీస్ + డిస్కౌంట్
మకు లభిస్తాయి
ఫ్యాషన్స్
ఎలక్ట్రిక్ డ్రై క్లీనర్స్

సెంట్రల్ రైల్వే

వేలం అమ్మకం నోటీసు

1-90 ఇండియన్ రైల్వేల చట్టము IX యొక్క 55, 56 సెక్షనుల నిబంధనల ప్రకారము అదనముగాను మరియు చేర్చనటువంటి వస్తువులు, పార్సిళ్ళు గ్లాస్‌వేర్, పాస్టువేర్ మరియు నడిచిన పెద్ద మొత్తపు వస్తువులు దిగువ చూపబడిన స్థానములలో వేలమున అమ్మబడును

సికింద్రాబాద్ గూడ్స్ షెడ్ వద్ద 1958 సెప్టెంబర్ 28 వ తేదీ ఆదివారం ఉ. 10-00 గంటలకు ప్రారంభించబడును.

డబ్బు చెల్లించు పరతులు: వేలం ప్రదేశమున నగదు చెల్లించవలెను. నెలైన మొత్తమునే చెల్లించవలెను, పెచ్చు విలువగల నోట్లు అంగీకరింపబడవు.

వేలంకు సంబంధించిన వస్తువుల నాణ్యత, పరిమాణము సరైనవని రుజువుచేయుటకు రైల్వే అధికారులు బాధ్యతవహించరు. మరియు వేలంలో ఉంచబడిన వస్తువుల నిలిపివేయుటకు హక్కు పొందియున్నారు.

వేలమునకు సంబంధించిన వివరముల అట్టికల్సు యొక్క అచ్చు కాపీలు వేలంకు ఆరు రోజుల ముందు దిగువ స్థలములనుండి పొందవచ్చును

(1) క్లర్క్-ఇన్-చార్జి, అన్ క్లెయిమ్డ్ గూడ్స్ మరియు పార్సిల్స్ ఆఫీసు, సికింద్రాబాద్ స్టేషన్
(2) హెడ్ పార్సిల్ క్లర్క్, సికింద్రాబాద్.
(3) ది గూడ్స్ ఇన్ స్పెక్టర్, సికింద్రాబాద్.
(4) ది చీఫ్ గూడ్సు క్లర్క్, హైదరాబాద్.
(5) ది క్లర్క్-ఇన్-చార్జి, హైదరాబాద్ సిటి బుకింగ్ ఆఫీసు మరియు బిల్డింగ్స్ హైదరాబాద్ (ద)
(6) స్టేషన్ మాస్టర్లు: హైదరాబాద్, కాచిగూడ మరియు బొల్లారం.

వేలము సందర్భములో పూర్తి వివరములు క్లెయిమ్సు సూపరింటెండెంటు సెంట్రల్ రైల్వే, మెట్టుగూడ, సికింద్రాబాద్ వారి నుండి పొందవచ్చును.

వస్తువులు సికింద్రాబాద్ గూడ్సు షెడ్ వద్ద 27-9-58 ఉ. 11-00 గంటల నుండి సా. 6-00 గం. తనిఖీ చేసుకోవచ్చును

క్లెయిమ్స్ సూపరింటెండెంట్
సికింద్రాబాద్
తే. 9-9-58.

సెక్సా ప్లెజరు-లుకోరియా క్యూర్

(తెల్లబట్ట) వివాహిత స్త్రీలకు మాత్రమే కుసుమ వ్యాధిని నివారించిన స్త్రీ మర్మావయవకండరాలను బలపరుచును.
ఫలితములు గ్యారంటీ.

రాయచూర్ లో స్టాకిస్టు:- మహ్మద్ ఖాదర్ వలిసహాబ్, కెమిస్టు అండ్ డ్రగిస్టు. నిజామాబాద్ లో:- వి. బాలయ్య అండ్ సన్స్, జనరల్ మర్చంట్స్, గంజ్ రోడ్. ధర్మాబాద్ లో:- మహ్మద్ ఉస్మాన్ అబ్దుల్ గని, కెమిస్టు అండ్ డ్రగిస్టు. తాండూరులో స్టాకిస్టు:- సేఠ్ హాజీమహ్మద్ అబ్దుల్ కరీమ్, కెమిస్టు అండ్ డ్రగిస్టు అండ్ జనరల్ మర్చంట్. కరీంనగర్ లో స్టాకిస్టు:- హైహింద్ మెడికల్ స్టోర్స్ కెమిస్టు అండ్ డ్రగిస్టు. వరంగల్ లో స్టాకిస్టు:-రవలింగయ్య మెడికల్ స్టోర్స్. మంచిరియాల్ లో స్టాకిస్టు:- మిశ్రా అండ్ రేనివా మెడికల్ స్టోర్. హైదరాబాద్ లో స్టాకిస్టు: కింగ్ అండ్ కో, నయాపూల్ సోల్ ఏజంట్. టి. వి. కాసి కప్ డె, గుల్బర్గా ఫజ్‌లుర్ రహమాన్ రెహబీర్, 1-3న్యూ బ్యాంబూ బజార్, బెంగుళూరు-1.

మహబూబ్‌నగర్: ఎస్ ముత్యాలు అండ్ సన్స్, కెమిస్టు అండ్ డ్రగిస్టు. సుల్తాన్ బజార్, హైదరాబాద్: గణేశ్ మెడికల్ హాల్.

ఛిత్రాపూర్: బాపూ జనరల్ అండ్ మెడికల్ స్టోర్.
మురాదాబాద్: (యు. పి) హకీం ఫిదార్ రహమాన్.
ఢిల్లీ: కచా దవాఖాన, మంగళ్లా భట్టి.

బర్తఫుర్ [రిజిష్టర్డు]
ఉస్మానియాబజార్ హైదరాబాద్
ఫోన్: 6787

విశ్వవిసంవత్సరము శ్రావణ బహుళ అమావాస్య సా. 5-30 గంటల నుండి సా. 5-9 గం. వ. 11-38 వరకు; 11-59 వరకు ఉత్తర కార్తెపోయిన అమావాస్య (కాలమానము రీతి: 22-8-1880) 1959 సెప్టెంబరు 18 శనివారము.

త్యాగం

"భారత దేశములో భయంకరమైన దరిద్రము తాండవం చేస్తున్నది. అయినప్పటికి, భారతీయుల హృదయాలలో తనయిరుగు పొరుగు వారికి సహాయం చేయడం, దరిద్రులకు దానం చేయడం, వారి కోసం వెనుక ముందు చూడకుండా త్యాగం చేయడం మొదలగు భావనలు పెల్లుబుకుతూంటాయి".

— వినోబా

గోలకొండ పత్రిక

ఫోన్. నెం. 3280

1958 సెప్టెంబర్ 13
శనివారము

విశ్వవిద్యాలయాలు-స్వయంపరిపాలన

విశ్వవిద్యాలయాలకు స్వయం పరిపాలనాధికారము ఉండవలెనను దేశములోని సిద్ధాంతమును విద్యావేత్తలందరును అంగీకరించియున్నారు. కాని యీ స్వయం పరిపాలనాధికారము యొక్క దుర్వినియోగము మాత్రము మిక్కిలి దుస్సహమైనది; ఈ సత్యము గూడ సర్వజనాంగీకారము పొందినది. విశ్వవిద్యాలయాలు స్వయం పరిపాలనాధికార ఫలితముగా, ముఠాలకు, వర్గాలకు, అధికారము కొరకు పెనగులాటలకు, కుట్రలకు నిలయము కాగూడదు. స్వయం పరిపాలనాధికారము బాధ్యతతోకూడుకొనినది. ఈ బాధ్యతను సక్రమముగా నిర్వహించని పరిస్థితులలో స్వయం పరిపాలనాధికారము వాంఛనీయము కాజాలదు.

ఈనాడు మన దేశములోని విశ్వవిద్యాలయాలయందు, విశృంఖలత్వముతో కూడిన, నిగ్రహ రహితమైన, అవినీతికర కార్యకలాపాలకు ఆటపట్టయిన వాతావరణము అక్కడక్కడ గోచరించుచున్నది సర్వసాధారణముగా విద్యాప్రమాణాలు పతనమగుచున్నవి. అరాజకత్వము, క్రమశిక్షణారాహిత్యము విజృంభించి, విశ్వవిద్యాలయాలు విషపూరితములగుచున్న నిదర్శనాలు కనుపించుచున్నవి ఇటువంటి పరిస్థితులలో, యీ స్వయం పరిపాలనాధికారమును గూర్చి కొంచెము జాగ్రత్తగా ఆలోచించి, నిగ్రహముతో పురోగమించవలసిన ఆవశ్యకత కలదు.

బెనారస్ హిందూ విశ్వవిద్యాలయ వ్యవహారాలను గూర్చి యీ వారము రాజ్యసభలో జరిగిన చర్చల సందర్భమున కేంద్ర విద్యామంత్రి డాక్టర్ శ్రీ మాలి తమ ప్రసంగములో యీ విశ్వవిద్యాలయమును విచ్ఛిన్నము చేయుటకు కారణభూతములైన శక్తులను నివారించుట కొరకును, విశ్వవిద్యాలయాలలో కావలసిన వైజ్ఞానిక వాతావరణమును నెలకొల్పుటకును తమ కర్తవ్యమును నిర్వహించుటలో వెనుకంజ వేయజాలమని గట్టిగా చెప్పియున్నారు. డాక్టర్ శ్రీ మాలి గారి ప్రసంగము మన దేశములోని విశ్వవిద్యాలయాలుఅన్నియును గమనించదగియున్నది

ఈ చర్చ సందర్భమున రాజ్య సభలో కొందరు పెద్దలు తెలిపిన అభిప్రాయాలు ప్రత్యేకముగా మన విశ్వవిద్యాలయాలు అన్నియును గమనించి, ఆత్మ పరీక్ష చేసికొనవలసియున్నవి ఈ అభిప్రాయాలలో కొన్నింటిని యీ సందర్భమున ఉల్లేఖించుట అవసరమని భావించుచున్నాము. ప్రొఫెసర్ వాడియా గారు యీ సందర్భమున చేసిన ఉపన్యాసములో విశ్వవిద్యాలయాలలో ముఠాలకు, చీలికలకు, జగడాలకు కుట్రలకు కారణభూతములగుచున్న ఎన్నికలు మొదలైన తతంగాలనుగూర్చి జాగ్రత్త వహించవలసిన ఆవశ్యకత నొక్కి చెప్పినారు. శ్రీ అవినాశలింగంచెట్టిగారు తమ ఉపన్యాసములో "... డాక్టరేటు డిగ్రీల ప్రదానము, వ్యక్తిగత సంబంధాలమీద ఆధారపడినచో, విశ్వవిద్యాలయ అధ్యాపకుల వేతనాలు మరియు వాని హెచ్చింపులకు సంబంధించిన సమస్యలు యోగ్యతలమీదగాక, ఇతర విషయాలమీద ఆధారపడినచో, ఒక్క ప్రత్యేక ముఠాకు లేక వర్గానికి చెందినందువలన అధ్యాపక పదవులకు వ్యక్తులను నియమించుట జరిగినచో, విశ్వవిద్యాలయాలలో వైజ్ఞానిక వాతావరణమునకు అవకాశము కలదా? అని ప్రశ్నించియున్నారు. శ్రీ పి. యన్. సప్రూగారు తమ ప్రసంగములో "...క్రమశిక్షణ ఆవశ్యకతను గుర్తించినప్పుడు ఉపాధ్యక్షుల నియామకము మొదలైన పరిపాలనా విషయాలలో విద్యార్థుల అభిప్రాయాలకు ప్రాధాన్యతనిచ్చుట సరియైన పద్ధతి కాదు ... నేను విద్యార్థుల హక్కులకు వ్యతిరేకిని కాను. కాని స్వయం పరిపాలనాధికారముతోపాటు నిగ్రహమును పాటించుట, బాధ్యతలు నెరవేర్చుట మిక్కిలి అవసరము" అని ఉద్ఘాటించియున్నారు. మొత్తముమీద, విశ్వవిద్యాలయ స్వయం పరిపాలనాధికారము దుర్వినియోగము కాకుండునట్లుగా, అధ్యాపకులు రాజకీయ నాయకుల స్థాయికి రాకుండునట్లుగా, విశ్వవిద్యాలయాలలో క్రమశిక్షణ సడలి, అవినీతి ప్రబలకుండునట్లుగా గట్టి కట్టుదిట్టాలు గావించవలెను.

—..

లోకసభకుకృష్ణమాచారి హాజరు

కొత్తఢిల్లీ, సెప్టెం 11

నేడు లోక్‌సభసమావేశానికిమాజీ ఆర్థికమంత్రి టి. టి. కృష్ణమాచారి హాజరయినారు.

కేంద్ర మంత్రిమండలికి గత ఫిబ్రవరిలో రాజీనామాఇచ్చిన తర్వాత కృష్ణమాచారి లోకసభసమావేశానికి హాజరుకావడం ఇదే మొదటిసారి వీరు గతసాయంత్రం మద్రాసునుండి ఇక్కడికి వచ్చారు.

అనుస్యూతమైన భారతీయ తాత్త్విక సంప్రదాయమే శ్రీ రాధాకృష్ణ

ఉపరాష్ట్రపతి సప్తతి జన్మదినోత్సవ సభలో ప్రముఖుల ప్రసంగాలు

పిఠాపురం, సెప్టెంబరు 12

ఇటీవల పిఠాపురం సాహిత్య సమ్మేళనం ఆధ్వర్యాన కాకినాడలో, శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణ పండితుని సప్తతి జన్మదినోత్సవాభినందన సభ జరిగింది

సభకు అధ్యక్షత వహించిన శ్రీ ఆవంత్స సోమసుందర్ తమ అధ్యక్షోపన్యాసంలో యిలా అన్నారు:

"సుమారు 3 శతాబ్దాలపాటు అనుభవించిన ఆంగ్లేయ జానిసత్వంతో తన జాతీయాధ్యాత్మిక తాత్త్విక సంపదను విస్మరించింది. అట్టి స్థితిలో శ్రీ బాలగంగాధర తిలక్, వివేకానందులు భారతీయ ఆత్మ జ్యోతిని పునరుద్భావింప చేసిన మహనీయులు. ముఖ్యంగా శంకరాచార్యుల అపరావతారంగా గణనకెక్కిన వివేకానందులు విశాల విశ్వంలో దశదిశలా అద్వైత శంఖారావాన్ని వినిపించి–భారతీయ తత్త్వశాస్త్ర కాంతులు లోకమంతటా ప్రసరింపచేశారు. పాశ్చాత్యుల అంధకారానికి కనువిప్పు కలిగించారు. ఆ తరువాత అట్టి మహర్షుల పరంపరాగత వారసత్వంతో జన్మించినవారే శ్రీరాధాకృష్ణన్ యాంత్రిక నాగరికతా ప్రభావంతో మానవ మూల్యాలు లుప్తమౌతున్న వర్తమాన యుగంలో–భారతీయ ఆత్మధ్యేయమైన శాంతి సందేశాన్ని వినిపించేయడానికి పునరవతార మందిన కారణ జన్ములు శ్రీ రాధాకృష్ణ".

శ్రీ మాడభూషి భావచార్యులు తమ ప్రారంభోపన్యాసంలో యిలా అన్నారు: "జానిసత్వానికి పాల్పడిన మన దేశం తిరిగి పొన్న త్యాన్ని పొంచాలంటే కార్యాచరణ జీవితాన్ని పెంపొందించే తాత్త్విక మూల్యాలు పునః స్థాపింపబడాలి. భారతీయ తత్త్వశాస్త్రంలో ఈ కర్మ సిద్ధాంతం అతి ప్రాచీనమైనదే అయినప్పటికీ-మధ్య యుగాలలో దోషభూయిష్ఠమైన వ్యాఖ్యలకీకర్మవాద సిద్ధాంతం గురికాబడ్డది. ఈ సిద్ధాంతాన్ని సక్రమ పథంలో పునరుద్భావింపచేస్తేనేగాని జాతికి విముక్తి రాదన్న విషయంగత శతాబ్ది చివరి అర్ధంలో మహామనీషులుగుర్తించారు. ముఖ్యంగా తిలక్ ఈ మహా కార్యానికి అర్యుడయ్యాడు. తరువాత వచ్చిన గాంధీజీ ఆయనే కర్మయోగిగా నవ భారత మహర్షిగా, జాతి పితగా రూపొందారు. విశ్వకవి రవీంద్రుడు తన కవితాపరంగా ఈ కార్మణిక సిద్ధాంతాన్నే పోషించారు. వల్లభాయ్ ఉద్యమ నిర్మాతగా, బోసు, నెహ్రూలు ఉద్యమావేశరూపంగా, రాధాకృష్ణుడు తత్త్వశాస్త్ర వ్యాఖ్యాతగా ఆ సజీవ భారతీయ తత్త్వాన్నే కాంతివంతం చేశారు. మహాభారత యుద్ధంలో శ్రీ కృష్ణుడవలంబించిన పాత్రనే–ఆధునిక మహాభారత పోరాటంలో శ్రీ రాధాకృష్ణ పరోక్షంగా నిర్వహించారు. ఆయన భగవద్గీతకు చేసిన వ్యాఖ్యానం కాని, భారతీయ తత్త్వశాస్త్ర చరిత్రవంటి మహాగ్రంథాల రచన సామాన్య ప్రతిభావంతునకు సాధ్యమయ్యే విషయాలు కావు. ఆంగ్ల ప్రభువులు వాళ్ళ పాలనకూల్యం కోసం వాళ్ళుగాఆంగ్ల భాషను ప్రవేశపెడదామనుకుంటే-తన దృష్టితానుగా ఆలోచించిన రాజా రామమోహన రాయ్ కూడా ఆంగ్ల భాషనే ప్రవేశపెట్టాలన్నారు శ్రీ తిలక్ వేదాంతగురించీ, భగవద్గీత గురించి చేసిన వ్యాఖ్యలు లౌకికమైన అర్థ సత్యాలే! అట్టి స్థితిలో శ్రీ రాధాకృష్ణ చేసిన వ్యాఖ్యలు-ఆయన తాత్త్విక అన్వేషణలు, పరిశోధన యావత్తు ఆధునిక భారతంలోని సాంఘిక జీవనాన్ని తీర్చిదిద్దగల వైనవి

రాధాకుముద్ ముఖర్జీ, మహాదేవన్ మున్నగువారు భారతీయతత్త్వశాస్త్రమును పరిశోధించి - జాతీయ ఉద్యమదర్శనతో పరామర్శించి అద్భుతమైన వ్యాఖ్యానాలుచేసిన వారిలో గణనీయులే! భారతీయ తత్త్వశాస్త్రంలో శంకరుల స్థానము. నింబార్కర్, మధ్వ, రామానుజాదులు కల్పించిన మేధాసంపదలన్నీ శ్రీ రాధాకృష్ణ ఎంతో నిశితంగా మనకు తెలియచేశారు. అట్టి గ్రంథరచనకు మహాప్రతిభా సంపద అవసరం. సమాజంలో ఆయనకు లభించిన స్థానం అట్టి ప్రతిభా కాంతుల నాయనలో వికసింపచేసినవి. ప్రథమశ్రేణి యోధనాపరుడు, మహామేధావి. భారతదేశానికిగల అగ్రేసర శాంతియోధుడూ అయిన శ్రీ రాధాకృష్ణ పండితులు కలకాలం జీవించాలని, భారతమాతకు అమితంగా సేవ చేయాలనీ నేను మనః పూర్వకంగా కాంక్షిస్తున్నాను." శ్రీ వెంకటన్న శ్రీ రామమూర్తి ప్రసంగిస్తూ "తెలుగులు యిలవేల్పూ, ఆపద మొక్కుల వాడూ వేంచేసిన తిరుపతికి అనతి దూరంలోగల తిరుత్తనిలో శ్రీ రాధాకృష్ణ జన్మించారు. పూవుపుట్టగానే పరిమళిస్తుంది. గగన చుంబిత హిమశైలోత్తుంగ శిఖరాన్ని చూచిన హృదయం వికసించి హసిస్తుంది. చిన్నవాడే, సంకల్పము, యోచనా, హృదయానుభూతి అనే త్రిగుణాత్మక శక్తుల్ని సంపాదించుకున్నాడు. ఎంత ఎక్కువ అధ్యయనం చేస్తే అంత ఎక్కువగానూ మన అల్పత్వాన్ని గుర్తిస్తామన్న సత్యాన్ని ఆయన చిన్నవాడే గుర్తించారు. కనుక నాటికీ నేటికీ ఆయన బహుళ గ్రంథపఠనాసక్తిలోనే మునిగి తేలుతున్నారు" అన్నారు

శ్రీ ఉప్పులూరి వీరరాజు మాట్లాడుతూ – 'శ్రీ రాధాకృష్ణ పండితుల జీవితమూ, వారు రచించిన గ్రంథాలు మేధావులందరికీ మార్గదర్శకాలే అవుతాయి, అంటూ వారి గ్రంథాలను విపులీకరించారు.

శ్రీ యం సుధాకరరావు మాట్లాడుతూ – "నిస్పంచేహంగా రాధాకృష్ణన్ స్వాతంత్ర్య సమర సిద్ధాంత వ్యాఖ్యాత. నెహ్రూస్వాతంత్ర్యసమర సేనాని. ఆయన ప్రకటన కోరని దేశభక్తుడు. అవకాశాలొదొరికినపుడు చూడాలని, ఆయన మహోపన్యాసాలు వినాలని - ఎవరినీ చూడడానికి ఆసక్తి చూపని నాలాంటి నిర్లిప్త జీవులకు నిజంగా ఆసక్తికలిగించిన మహావ్యక్తి!" అన్నారు.

శ్రీ వేదుల గణపతి శాస్త్రి రాధాకృష్ణ మేధాశక్తి నిశితపరిశీలనలు జాతి ఆలోచనా విధానాల తీర్చదిద్దడాని కెట్లు వివిధదశలలో సహకరించాయో వివరించారు.

రమణ శ్రీ ప్రసంగిస్తూ – "పాలకులు తత్త్వశాస్త్రం అధ్యయనం కావించాలి. లేదా తత్త్వశాస్త్రజ్ఞులు పరిపాలకులైనా కావాలి. అంతవరకూ విశ్వ సమస్యలుసమస్యలుగామిగిలిపోతాయి. అన్నట్లేటో సిద్ధాంతాన్ని ఆచరణలో పెట్టడానికే భారతీయుల అదృష్టంవల్ల శ్రీ రాధాకృష్ణన్ భారతఉపాధ్యక్షులు కావడం జరిగిందేమో అనిపిస్తుంది వాళ్ళు" అన్నారు. కార్యదర్శి వందన సమర్పణతో సభ ముగిసింది.

—....

కాంబే ప్రాంతంలో నూనె ఊటలు

కొత్తఢిల్లీ, సెప్టెంబరు 12

గనులు మరియు నూనెశాఖమంత్రి కె.డి. మాలవీయ నేడు లోకసభలో బొంబాయి రాష్ట్రంలోని కాంబేప్రాంతంలో ఈమధ్య జరుపబడిన డ్రిల్లింగ్ వల్ల నూనె ఊటలు ఉన్నటుల విశదమైనదని వెల్లడి చేశారు.

ఇరువురి జన్మఖైదు ధృవీకరణ

రాష్ట్ర హైకోర్టు డివిజన్ బెంచిచే

హైదరాబాద్, సెప్టెంబర్ 12

జస్టిస్ పి. సత్యనారాయణరాజు జస్టిస్ జానిరెడ్డిగారలతో కూడుకొన్న ఆంధ్రప్రదేశ్ హైకోర్టు డివిజన్ బెంచి హైదరాబాదు సెషన్స్ జడ్జి అబ్దుల్ రజాక్ మరియు మహ్మద్ జాఫర్‌లకు విధించిన యావజ్జీవ కారాగార వాసశిక్షను ధృవీకరించినది.

వీరిద్దరు ఇస్మాయిల్ అను పూల వ్యాపారస్తుడు 13 నవంబర్ 1956 నాడు రాత్రిపూట రెండవ ఆటచూచి వెళ్ళుతుండగా కత్తితో పొడిచి గాయపరచారు. ఆతను ఆస్పత్రిలో ఈ గాయాలకు లొంగిఅసువులబాశాడు.

—.—

అక్టోబర్ 2న గాంధీ జయంతి

హైద్రాబాద్, సెప్టెంబర్ 12

అక్టోబరు 2 వ తేదీ భారతదేశానికి అతి ప్రధానమైన రోజు. ఎందుకంటే అది జాతి పిత, భారత నవోదయ మహా ప్రవక్త గాంధీ మహాత్ముని జన్మదినం. అబహుముఖ ప్రజ్ఞానిధి, వైయక్తిక, సాంఘిక అన్యయాలతో మానవ జీవితంలోని ప్రతి రంగానికీ ఒక సందేశం అందించాడు విజ్ఞానదాయకమైన ఆమహావ్యక్తిలోఫలుఅసంఖ్యాకములు.

గాంధీజీ సిద్ధాంతాలను ప్రజానీకానికి విశదీకరించుటకై ఆయన జన్మదినోత్సవ సందర్భాన్ని వినియోగించుకోవలసినదని స్థానికసంస్థలనూ, విద్యాసంస్థలనూ ప్రభుత్వంకోరింది ఆనాడు పాఠశాలలు, కళాశాలలు, ఇంకాఇతర సంస్థలలో ఉదయమే సమావేశాలుజరపాలి అంతకుముందు పతాకావిష్కరణలు, వందన స్వీకారాలు ఏర్పాటు చేయవచ్చు. ఈ సందర్భంగా, దేశభక్తి జాతీయైక్యత ప్రధానాంశాలుగా గాంధీజీ జీవిత విశేషాలను గురించి ప్రసంగాలు ఏర్పాటు చేయవచ్చు సాయంత్రం వేళలో గాంధీసిద్ధాంతాలకు అనుగుణమైన కథావస్తువుతో రచించబడిన నాటకాలు, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించాలి ఈ కార్యక్రమాలలో సాధ్యమైనంతవరకు ఎక్కువగా సామాన్య ప్రజలుకూడా పాల్గొనేటట్లు ఏర్పాటు చేయటం అవసరం

....—

మాస్కోలో సినీమా మందిరాలు

మాస్కో, సెప్టెం 12

గడచిన ఏడాది మాస్కో సినీమా మందిరాలకు సుమారు 9 కోట్ల మంది ప్రజలు వెళ్ళారు. మాస్కోలోని సినీమా మందిరాల సంఖ్య ఎక్కువవుతూంది. "ప్రోగ్రెస్" అనే అయిదవ పెద్ద సినీమామందిరం యిటీవలే ప్రదర్శనలు ప్రారంభించింది. విశాలమైన తెరలుగల ఇలాంటి సినీమా మందిరాలు దీనిలో అయిదున్నాయి.

ఈ సంవత్సరాంతానికి మరొక ఎనిమిది సినీమా మందిరాలు తయారవుతాయి. ఒక్కొక్క సినీమా హాలులో 2500 మంది, 4000మంది, 6000మంది కూర్చునే స్థలముండే మందిరాలు త్వరలో నిర్మించబడతాయి.

దాచిఉంచిన ధాన్యం నిల్వల స్వాధీనం

యు. పి. ప్రభుత్వానికి కేంద్ర ఆదేశం

అలహాబాద్, సెప్టెంబర్ 12

ఓపెన్ మార్కెట్‌లో దాచబడిన ధాన్యపు నిల్వల బయటికి లాగుటకై అవసరమైనచో ఆహార ధాన్యపు నిల్వల స్వాధీనం చేసుకొనుటకు కేంద్ర ప్రభుత్వం యు. పి. ప్రభుత్వానికి ఆదేశమిచ్చినదని తెలుస్తున్నది.

అయితే ధాన్యపు నిల్వల వశపరచుకొనడానికి జిల్లా అధికారులకు ఇంకా యు. పి. ప్రభుత్వంనుండి ఉత్తర్వులు లభింపలేదు. కేంద్ర ప్రభుత్వం అవసర సరుకుల చట్టం క్రింద యు పి. ప్రభుత్వానికి జిల్లా మెజిస్ట్రేట్లకు ధాన్యపు నిల్వల స్వాధీనం చేసుకొనడానికి అధికార మివ్వవలసినదిగా ఉత్తర్వు చేసినదట. ఈ అధికారాన్ని పురస్కరించుకొని ధాన్యపు నిల్వల వర్తకులు తదితరులనుండి స్వాధీనం చేసుకొనిప్రభుత్వం ఓపెన్ మార్కెట్‌లో అమ్ముతుంది. ధాన్యపు నిల్వల వివరాలను ఈ సందర్భంగా జిల్లా అధికారులు సేకరిస్తున్నారు.

—.—

శ్రీ స్వామి శివానంద సరస్వతి 72 వ వర్ధంతి

హైద్రాబాద్, సెప్టెంబరు 12

హైదరాబాదు, బొల్లారము, సికింద్రాబాదు, తిరుమలగిరి కేంద్రములలో 1-9-58 నుండి జరుగుచున్న శ్రీ స్వామి శివానంద సరస్వతి వారి 72 వ జన్మదినోత్సవ కార్యక్రమములు 11-9-58 తేదిన ముగిసినవి. హైదరాబాదు కేంద్రము 7 రోజులు సప్తాహమును జరిపి తేది 8-9-58 న శ్రీ మంచాల జగన్నాథరావుగారి వీణ, ముందుగా రికార్డు చేయబడిన శ్రీ శివానంద సరస్వతి వారి భజనలు ఉపన్యాసములతో కార్యక్రమములు ముగించినది. తేదీ 7-9-58 న అన్నదానము జరుపబడెను బొల్లారము, సికింద్రాబాదు, తిరుమలగిరి కేంద్రములు ఉ॥ 6 గంటలనుండి సా॥ 6 గం॥ లవరకు అఖండ కీర్తన సా॥ 6 గంటలనుండి 8 గంటలవరకు భజనలు ఉపన్యాసములతో వరుసగా 7, 9, 11 తేదీలందు కార్యక్రమముల జరిపినవి. ముందుగా రికార్డు చేయబడిన శ్రీ స్వామి శివానంద భజనలు, ఉపన్యాసము గూడ సభ్యులకు వినిపింపబడినవి డైరెక్టరు ఆఫ్ ఆర్కియాలజీ కొత్తపల్లి శ్రీ రామచంద్రన్ గారు సికింద్రాబాదు కేంద్రమునకు శ్రీ శివానందగారి పైరచించిన స్తోత్రములను చదివి వినిపించిరి.

—.—

సైఫాబాద్ కళాశాల తెలుగు సారస్వత సమితి ఎన్నికలు

జరిగి ఈ క్రిందివారు ఎన్నికైనారు:

అధ్యక్షుడు: జి. శ్రీనివాసరెడ్డి. ఉపాధ్యక్షుడు: జీవన్ రెడ్డి, కార్యదర్శి: యస్. రఘురామాచారి, ఉపకార్యదర్శి: వి. వరదాచారి.

గోదావరి తీరంలోగల కరీంనగర్ జిల్లాలోని గ్రామాలు

మరోచోట నిర్మింపచేయాలని ప్రతిపాదన

కరీంనగర్, సెప్టెం 12

జిల్లా ప్లానింగ్ కమిటీ సభ్యుడు పంచాయతీ సమితి సభ్యుడగు ఎమ్. నరసింహారావు పలమల, సర్వాయిపేట, దమ్మూర్, నీలంపల్లి, వెంచపల్లి, మడిగడ్డ గ్రామాలు గోదావరి వరదలవల్ల ప్రతి సంవత్సరం నష్టపడుచుండటం పరిపాటి అయినదని వీనిని మరో స్థలాలలో ప్రస్తుతంకన్నా గ్రామస్థులకు రక్షణ కలిగేలా నిర్మించడం తగునని రాష్ట్ర ప్రభుత్వానికి సలహా ఇస్తున్నారు.

ఈమధ్య వచ్చినవరదలవల్ల ప్రాణనష్టం ఈ గ్రామాలలో జరుగలేదు ఈ గ్రామాల ప్రజలు ఖాళీచేయవలసి వచ్చినది. చాలా ఇండ్లు కూలిపోయినవి. ఆహార ధాన్యాలు నిల్వలు కొట్టుకొని పోయినవి. వరదలవల్ల ఈ గ్రామాలకు కలిగిన నష్టం రు. 90 వేలని అంచనా వేయబడినది. నష్టపడిన గ్రామాలలో ఈ సంవత్సరం శిస్తువసూలు చేయరాదు తక్కావీ అప్పుల వసూలును ఆపడమేకాక క్రొత్త అప్పులు ఇవ్వాలని వీరు ప్రభుత్వాన్నికోరారు.

.....

ఆత్మకూరు-శ్రీశైలం రోడ్డుకు అభ్యర్థన

కర్నూలు, సెప్టెం 11

ఆళ్ళగడ్డకు 15 మైళ్ళ దూరంలోనున్న అహోబిలాన్ని రహదారి శాఖా మంత్రి శ్రీ మందుముల నరసింగరావు యీ నెల మొదటి వారంలో దర్శించారు దిగువ అహోబిలంనుండి ఎగువ అహోబిలం వెళ్ళే కొండ మార్గాన్ని కూడ ఆయన చూశాడు. శాసన సభ్యులు శ్రీ సి. పి. తిమ్మారెడ్డి ఆళ్ళగడ్డనుండి అహోబిలం రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం రు. 8 50 లక్షలు మంజూరు చేసినందుకు అభినందించారు. శ్రీ నరసింగరావు, రోడ్డు నిర్మాణాన్ని వచ్చే మార్చిలోగా పూర్తి చేయవలసిందని అధికారులను కోరారు.

తర్వాత, ఆళ్ళగడ్డ తాలూకా కాంగ్రెసు కమిటీ, ఆ తాలూకాలోని వివిధ రాజకీయ పార్టీల వాయకులు, చాగలమర్రినుంచి మహాదేవపురం వెళ్లే రోడ్డును మెటల్ చేయవలసిందిగాను, దొర్లిపాడు దగ్గరవున్న వంతెనను వెడల్పు చేయవలసిందని కోరుచూ దరఖాస్తులు సమర్పించాడు.

రోళ్ళపెంటనుంచి పెద్ద చెరువు వరకువున్న మట్టి రోడ్డును బాగుచేసి పెద్ద చెరువునుంచి తుమ్మల బయలు వరకు కొత్తగా రోడ్డు నిర్మిస్తే, బొంబాయి, కర్ణాటక, రాయలసీమ, హైదరాబాదు ప్రాంతాల మండి శ్రీశైలం వెళ్ళదలచే యాత్రికులకు దగ్గరగాను, సౌకర్యంగాను వుంటుందని సూచిస్తూ, ఆత్మకూరు మండల కాంగ్రెసు కమిటీ సభ్యులు శ్రీ అక్కిరాజు, శ్రీ రామకృష్ణారెడ్డి, తదితరులు, మంత్రి శ్రీ మందుముల నరసింగరావుకు ఒక మెమొరాండం సమర్పించారు. రోళ్ళ పెంటనుండి పెద్ద చెరువువరకు రోడ్డు మరమ్మతుతుగాను అటవీ శాఖవారు 85 వేలు మంజూరు చేశారు.

రహదార్ల మంత్రి అచ్చుట నుంచి శ్రీశైలం వెళ్ళుతూ రోళ్ళపెంట, తుమ్మలబయలు చూశారు.

శ్రీశైలంనుండి ఆయన కర్నూలు వెళ్ళుతూ నంది కొట్కూరు, మూర్వకొండ రోడ్డు చూశారు. ఆ రోడ్డుకు చాలా కాలంనుంచి మరమ్మతులేదని శ్రీ మద్దూరి సుబ్బారెడ్డి [జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు] వివరించారు. అక్టోబరు ఆఖరులోగా ఆ రోడ్డు మరమ్మతు పూర్తి చేయవలసిందిగా మంత్రి అధికారులను కోరారు.

[ఎ. వి.]

—...

గ్రామాలకు విద్యుచ్ఛక్తి

హైదరాబాద్, సెప్టెం 12

అనంతపురం జిల్లా కృష్ణారెడ్డిపల్లి, చిమ్మేడు గ్రామాలకు రాయలసీమ పవర్ సిస్టంనుండి రు. 2,33,800 ఖర్చుతో 91 వ్యవసాయ, 70 గృహ దీప ప్రయోజనాలకు విద్యుచ్ఛక్తి సప్లయి చేయటానికి ప్రభుత్వం అనుమతించింది.

క్విమోయ్ ఆక్రమణతో పెకింగ్ దాహం తీరదు

ఫార్మోజాను రక్షించడానికి అమెరికా కృతనిశ్చయమై ఉన్నదని ఐక్ ప్రకటన

వాషింగ్‌టన్, సెప్టెంబర్ 12

దూరప్రాచ్యంలో పరిస్థితి శాంతికి ప్రమాదాన్ని కలిగించేదిగా ఉన్నా కమ్యూనిస్టుల దురాక్రమణ దాహాన్ని తీర్చడానికై అమెరికా తన మిత్ర రాజ్యాల బలిపెట్టజాలదని ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ నేడు హెచ్చరించారు.

ఇప్పటికీ నిరాశకు తావులేదని సంప్రదింపులు రాజీమార్గాలు ఉండనే ఉన్నాయని శాంతి పరిపోషణకు తాము కృషి చేయగలమని వివరించారు.

సంయుక్త రాజ్యసమితి ద్వారాగాని లేక పరస్పర సంప్రదింపుల ద్వారాగాని ఫార్మోజా ప్రాంతంలోని ప్రస్తుత పరిస్థితి శాంతియుతంగా పెకింగు ప్రభుత్వం పరిష్కరించుకొనదలచిన నేతప్ప దూరప్రాచ్యంలో రెండవ మ్యూనిచ్ ఏర్పడే ప్రమాదం కలదని నేడు టెలివిజన్ ప్రసంగంద్వారా అమెరికన్ ప్రజలకు ప్రపంచానికి ప్రసిడెంటు ఐసెన్‌హోవర్

ఈ గొప్పవేలం అమ్మకమును తప్పక దర్శించుడు!

హైద్రాబాద్, అబిడ్ రోడ్‌లోని మూసా బిల్డింగ్ వద్ద

సెప్టెంబరు 14 ఆదివారంనాడు.

హైద్రాబాద్ ప్రముఖ నవాబులు సేకరించిన అమూల్య వస్తువులు: ప్రాచీనా చీనా పరికరాలు, పాలరాతి విగ్రహాలు, కాంస్య విగ్రహాలు, అంగ్లేయ పాత్రలు, గాజుసామగ్రి, అపూర్వమైన అసాధారణ బిడ్రివేర్ సామానులు, విలువైన అందమైన ఇస్తాన్‌బుల్, ఓస్లార్స్ కాండ్లియర్లు (దీపగుళుచ్చాలు), రష్యన్ బాస్కెట్లు, చిత్రపటాలు, ఇంగ్లీషు, గాడ్రెజ్ సేఫ్‌లు, ఉక్కుఅల్మేరాలు, పర్షియన్ ఇంగ్లిష్ తివాసీలు, కుటీర పియానో, పెడస్టల్ ఫాన్స్, ఇంకాఎన్నో కనువిందైన వస్తువులు వీటితోపాటు ఉత్తమమైన డ్రాయింగ్, డైనింగ్, బెడ్‌రూం, ఆఫీసు ఫర్నిచర్లు. వర్ణించుటకన్న వస్తువులను స్వయంగా చూడడమే ఉత్తమం.

నేడు తనిఖీ, రేపు వేలం.

జె. మూసా అండ్ సన్స్, ఆక్షనీర్స్

బ్రాంచ్ మూసా బిల్డింగ్స్, అబిడ్ రోడ్

హైద్రాబాద్. ఫోన్: 4649.

నేటి రాత్రి నేటి రాత్రి

ఎ. వి. యమ్. వారి * భూకైలాస్ *

తా॥ నాగేశ్వరరావు, ఎన్. టి. రామారావు, జమున, సరోజ, హెలెన్, కమలాలక్ష్మణ్, గోపికిషన్.

ప్రభాత్ హైద్రాబాద్.

ప్రతిరోజు 3 ఆటలు :— 2-45; 6-0; 9-30 గం॥

AVM ప్రొడక్షన్సు

(Bahar)

9 వ సంయుక్త వారము.

ప్రిశా పిక్చర్స్

* ఆడపెత్తనం *

తా: అంజలి, నాగేశ్వరరావు రేలంగి.

రీగల్ - హైద్రాబాద్.

నేడు 3 ఆటలు :- 2-30, 6-00, 9-30 గంటలకు.

మరియు అశోక్- నిజామ్‌బాద్

హైద్రాబాదు నగరంలో ఆరోగ్య పరిస్థితి

హైద్రాబాదు, సెప్టెం 12

ఆగస్టు నెలలో జననాలు 870 పురుషులు, 842 స్త్రీలు. మరణాలు 324 పురుషులు, 297 స్త్రీలు. ఈ సంఖ్యలు హైద్రాబాదు మునిసిపల్ కార్పొరేషన్ పరిధులకు సంబంధించినవి. జననాల రేటు 68.9 మరణాల రేటు 25.1. ఈనెలలో శిశుమరణాల రేటు 89.8. మశూచిసోకిన 16 మంది లో ఆరుగురు, డిఫ్తీరియా సోకిన 25 మందిలో ఒకరూ మరణించారు. ఈ నెలలో 7786 మందికి కలరా టీకాలు, 346 మందికి టైఫాయిడ్ టీకాలు, 172మందికి డిఫ్తీరియా టీకాలు వేశారు. ఇవికాక 511 మందికి ప్రాథమిక టీకాలు, 1882మందికి రీ-వాక్సినేషన్ జరిగింది.

ప్లేగు: ఈనెలలో ప్లేగు ఎక్కడా సోకలేదు. క్రిమి, మూషిక సంహారక చర్యలు గైకొనబడినవి.

డిఫ్తీరియా, ఎంటెరిక్ జ్వరాలు: హైద్రాబాదు జ్వరముల ఆస్పత్రిలో యీనెలలో 17 మంది డిఫ్తీరియా రోగులు, 35మంది ఎంటెరిక్ జ్వరబాధితులు చేరారు.

.....

ప్రాథమిక సంగీత పోటీలు

హైద్రాబాద్, సెప్టెం 12

కర్నాటక సంగీతంలో మద్రాసులోను, హిందూస్థానీ సంగీతంలో ఢిల్లీలోనూ జరిగే తుదిపోటీలకు అభ్యర్థులను ఎన్నుకొనుటకై హైద్రాబాదు రేడియోస్టేషనులో ప్రాథమికపోటీలు జరుగును. తేదీల వివరాలు:

1958 సెప్టెంబరు 15, 17 తేదీలలో, సోమ,బుధవారాలు ఉ॥ 10 గం.నుండి మ॥ 1 గంట వరకు కర్నాటక సంగీత పోటీలు.

1958 సెప్టెంబరు 18, 19 తేదీలలో, గురు, శుక్రవారాలు ఉ॥ 10గం.నుండి మ॥ 1 గంట వరకు హిందూస్థానీ సంగీత పోటీలు.

ఈ పోటీలు తిలకించ దలచినవారు పైన పేర్కొన్న రోజులలో ఉ॥ 9-45 గంటలకు స్టూడియోకువచ్చి పోటీ కార్యక్రమాన్ని చూడవచ్చు.

రేడియో

హైద్రాబాద్

ఆదివారం, సెప్టెంబర్ 14

హైద్రాబాదు-ఎ.

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-50 సుప్రభాత్ (భ), 7-00 తె-వా, 7-15 పి. విశ్వనాథం: వీణ 8-00 ఆ-వా, 8-15 హిం-వా. 8-30 హిందూస్థానీ సంగీత పాఠం 8-45 ఫకీర్‌చంద్ గజల్ గీత్ (ఎ భ), (ఉర్దూ) 9-00 పిల్లల కార్యక్రమము (హిందీ) 9-45నేటివినోద కార్యక్రమం 10-15 ప్రణాళిక ప్రగతి 10-20 వి. వసంత: గీతావళి (భ), 10-30 ఎస్. బాలాంబ 11-00 ఎస్.వి.దేశ్‌పాండే: 11-30ప్రసార సమాప్తి.

మ॥ 12-30 చిత్రీ జగజ్ [భ], 1-00 మరాటీలో కార్యక్రమము 1-45 విరామ సంగీతము (భ), 1-50 తె. వా, 2-00 శాస్త్రీయ సంగీత్ (భ), 2-10ఉ-వా, 2-20 బాలవినోదం 3-00 వాతావరణ సూచన.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామసీమ 7-00 తె-వా, 7-15 గ్రామసీమ 7-30 ఎస్.వి. దేశ్‌పాండే 8-30 (ఢిల్లీనుండి రిలే) 8-45 రేడియో వార్తావాహిని 9-00 ఆం-వా, 9-15 ఉ.వా, 9-30 ధనమయి 9-45 గీత శంకరం గీతాలు (ఎ భ), 10-00 ఎస్. బాలాంబ 10-30 వాతావరణ సూచన.

హైదరాబాదు- బి.

42.02 మీ (7140 కిలోసై)

(30.86 మీ (9720 కిలోసై)

ఉ॥ 6-50 హైద్రాబాదు-ఎ వలె, 8-15 ముడికొండాన్ వెంకటరామ అయ్యర్ (భ), 8-30 హైద్రాబాద్ ఎ వలె 9-00 వీణ: నిలయ విద్వాంసుడు 9-45 గాత్ర సంగీతము (భ), 10-15 హైద్రాబాద్ ఎ వలె 11-30 ప్రసార సమాప్తి.

30.86 మీ (9720 కిలోసై)

మ॥ 12-30 హైద్రాబాదు- ఎ వలె 1-00 వయొలిన్: నిలయవిద్వాంసుడు 1-45 విరామసంగీతము (భ), 1-50 హైదరాబాద్ ఎ వలె 2-10 నాదస్వరము (భ), 2-20 హైదరాబాద్ ఎ వలె 3-00 వాతావరణ సూచన.

60.14 మీ (4988 కిలోసై)

సా॥ 6-00 హైద్రాబాదు-ఎ వలె 9-15 గానలహరి (భ), 9-30 హైద్రాబాద్ ఎ వలె 10-30 వాతావరణ సూచన.

విజయవాడ

357.1 మీటర్లు (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-35 ప్రసారతరంగిణి 6-40 భక్తి రంజని, 7-00 తె-వా, 7-15 టి. బృంద, టి. ముక్త(ఎ.భ), 7-45 సంగీత శిక్షణ 8-00ఆం-వా, 8-15 హిం-వా, 8-30 అమరవాణి 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 1-00 ఎ.ఐ. అర్. వాద్యబృందము) 1-30 డి.వి. పలూస్‌కర్ (భ), 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 సుగమ్‌సంగీత్ (ఎ. భ), 2-15 బాలవినోదం (హైదరాబాద్ నుండి రిలే) 3-00 వాతావరణ సూచన.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 ఉభయ కుశలోపరి 7-40 లలిత సంగీతము: ఎమ్. సి. నరసరాజు 8-00 ద్వారం భావనారాయణరావు 8-30(ఢిల్లీనుండిరిలే) 8-45 ఎమ్ ఎస్. సుబ్బులక్ష్మి (భ) 9-00 ఆం-వా, 9-15 లలితసంగీతము: ఎం. సి. నరసరాజు 9-30 రసమయి (హైదరాబాదు నుండి రిలే) 9-45 నాదస్వరం (భ). 10-00 ద్వారం భావనారాయణరావు 10-30 వాతావరణ సూచన.

.....

ఆదిలాబాదు జిల్లా వరద బాధితులు

ప్రభుత్వం సహాయం చేయాలని బోనల్ కమ్యూనిస్టు కమిటీ

ఆదిలాబాద్, సెప్టెం 12

బెల్లంపల్లిలో ఈ నెల 7 నుండి 9 వరకు సమావేశమైన ఆదిలాబాదు జిల్లా తూర్పు బోనల్ కమ్యూనిస్టు కమిటీ అక్టోబర్ 2 వ వారంలో అన్ని పార్టీల శాఖల సభను జరపడానికి నిర్ణయించినది.

ఈ సమావేశంలో చేయబడిన ఒక తీర్మానంలో ఇటీవలి వరదలవల్ల 25 వేల కుటుంబాలు ఆదిలాబాదు జిల్లాలో నిరాశ్రయమైనవని, ఎక్కువ నష్టం వాటిల్లిన తాలూకాలు లక్షెట్టిపేట,ఖానాపూర్, సిర్‌పూర్, ఆసిఫాబాదులని పేర్కొనబడినది. ఈ ప్రాంతాలలో చాలా కుటుంబాలు పశువులను వ్యవసాయ పరికరాలను కోల్పోయినవి. ఇంకా దీనిలో ప్రభుత్వం ఈ కుటుంబాలకు ఆహార ధాన్యాల సరఫరా చేయాలని ఇండ్లు కట్టుకొనడానికి కలప ఇతర సామగ్రి కోరబడినవి.

గ్రామోద్యోగులకు అదనపు కరవు భత్యం

గుంటూరు జిల్లా గ్రామోద్యోగుల కార్యవర్గ సమావేశంలో అభ్యర్థన

తెనాలి, సెప్టెం 12

స్థానిక ట్రావెలర్స్ బంగళాలో గుంటూరుజిల్లా గ్రామోద్యోగుల సంఘం కార్యవర్గ సమావేశం శ్రీ కట్టా వెంకట సుబ్బారావు అధ్యక్షతన జరిగినది. అన్ని తాలూకాల ప్రతినిధులు హాజరైవారు. రాష్ట్ర సంఘాధ్యక్షులు శ్రీ మండలి వెంకట స్వామినాయుడు సంఘ విషయములు వివరించారు.

ఫసలీ ప్రారంభములో ఫారాలు గ్రామాధికార్లకు సప్లయి లేనందున సకాలంలో లెక్కలు తయారు చేయుటకు వీలుగలుగలేదు, సప్లయి చేయని ఫారముల లెక్కలు వ్రాయనందుకు స్థానికాధికారులు ఎలాంటి చర్యలు తీసుకున్నా తాలూకా సంఘంద్వారా జిల్లా సంఘమునకు వెంటనే తెల్పవలసినదిగా తీర్మానించారు.

అన్ని తరగతుల ఉద్యోగులు కార్మికులకు మున్నగు వారికి మంజూరు చేయబడిన అదనపు ఆరుగాపాయల కరవుభత్యాన్ని గ్రామోద్యోగులకు మంజూరు చేయకపోవడంపట్ల విచారాన్ని వెల్లడిస్తూ యీవిషయమై ప్రభుత్వం వద్దకు రాయబారవర్గం వెళ్ళి అభ్యర్థించాలని కూడా తీర్మానించబడింది.

కేంద్ర ఎక్సయిజు శాఖోద్యోగులకు సమాచారము గ్రామోద్యోగులు ప్రతి సంవత్సరముయిస్తూ వున్నందున ప్రతిఫలమునుముట్టజెప్పవలసినదిగా కూడా కోరబడింది.

ఆత్మూరి లక్ష్మీనృసింహ సోమయాజి జయంతి

తెనాలి వాసవీ కన్యకాపరమేశ్వరి దేవస్థాన ఆవరణలో దేవస్థానకమిటీ యాజమాన్యమున శ్రీ పూటుకూరి ఉపేంద్రగుప్త అధ్యక్షతన శ్రీ జగద్గురు ఆత్మూరి లక్ష్మీనృసింహ సోమయాజుల వారి జయంత్యుత్సవము జరిగినది.

గర్రె వీరరాఘవయ్యగుప్త కొప్పరావూరి సత్యనారాయణ, గర్రె సత్యనారాయణగుప్త, కె. రోశయ్య, కోళ్ల పూడి జాలారావు, సోమయాజుల వారు వైశ్యసంఘమునకు చేసినసేవను గూర్చి మాట్లాడిరి.

తెనాలి తాలూకా వలివేరు పంచాయతీబోర్డు అధ్యక్షులు శ్రీ తమ్మా అప్పిరెడ్డి ఎన్నికను ఖాయంచేస్తూ గుంటూరు ఎన్నికోద్యోగి శ్రీ పి ఎస్ అనంతర తీర్పు నొసంగిరి

శ్రీ కుసుమ హరినాథ్ హిందీ విద్యాలయం

శ్రీ కొమ్మూరి కాశీవిశ్వనాథం భవనంలో శ్రీ కుసుమ హరినాథ హిందీ విద్యాలయ వార్షికోత్సవం తెనాలి హిందీ ప్రేమిమండలి ప్రధానాధ్యాపకులు శ్రీ బోయపాటి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగినది విద్యాలయ వార్షిక నివేదికను శ్రీ కొమ్మూరి మురళి చదివిరి. హిందీ ప్రాముఖ్యమునుగూర్చి మన్నవ గిరిధరరావు, చక్రాల దుర్గానంద్, దోనేపూడి రాజారావు, కాకుమాను తారానాథ్, కొమ్మూరి కాశీ విశ్వనాథం మాట్లాడిరి. [ఆ వి]

కలరా వ్యాధికి 30 మంది మరణం

హుస్నాబాదు, సెప్టెం 12

కరీంనగరం తాలూకాలో పొట్లపల్లి, పరివేద, యిందూర్తి, కొండాపురము మున్నగు గ్రామాలలో కలరా వ్యాపించి 30 మంది మరణించారు. అనేకులకు యీ వ్యాధి సోకుచున్నది.

హుస్నాబాదు మెడికల్ ఆఫీసర్ డా॥ కె. అజీజుల్లా షెరీఫ్ హెల్తు ఇనస్పెక్టర్ వీరలసహచరులు, మండల కాంగ్రెస్ కార్యకర్తలైన శ్రీ బి. లక్ష్మీకాంతారావు, జి. వెంకటయ్య, జి. సత్యనారాయణాచారి, దశరథం మొదలైన వారు గ్రామాలు పర్యటించి, తగు ఉపచారాలు చేస్తున్నారు.

పరపతి సంఘాలు

హుస్నాబాదు మండల కాంగ్రెస్ కమిటీ తీర్మానముద్వారా అనతి కాలములో కాంగ్రెస్ కార్యకర్తలు విరివిగా కృషిసల్పి హుస్నాబాదు, సుందరగిరి, కొండాపురము, తోటపల్లి, పోతవరము, జనగామ మొదలైన గ్రామాలలో పరపతి సంఘాలు స్థాపించ చేసినందుకు శ్రీ బి లక్ష్మీకాంతారావు కార్యకర్తల కృషిని శ్లాఘిస్తూ యితర గ్రామాలలోకూడ సాధ్యమైనంత త్వరలో ఈ సంఘాలను ఏర్పాటుచేసి, సొసైటి అవసరమును రైతులు గుర్తించునట్లు చేయవలయునని తెల్పిరి.

యిందూర్తి నియోజక వర్గములో వున్న మండల కాంగ్రెస్ కమిటీలు తమ తమ గ్రామాలలో తత్క్షణమే పరపతి సంఘాలను ఏర్పాటుచేసి, రైతుల దైనందిన కార్యక్రమాలలో కార్యకర్తలుభాగస్వాములుకావాలని కోరుచున్నాయి.

ఎక్కువ సాయం కళాశాలల నెలకొల్పాలి

వ్యవసాయమంత్రి శ్రీపి.తిమ్మారెడ్డి అభిభాషణ

హైద్రాబాద్, సెప్టెం 12

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయమంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి వివేకవర్ధినీ సాయం కళాశాల విద్యార్థి సంఘ ప్రారంభోపన్యాసమిస్తూ జాతీయగీత ప్రాశస్త్యాన్ని తెలిపి ప్రతివారు జాతీయ పతాకాన్ని గౌరవించటంద్వారా దేశాన్ని గౌరవించటం నేర్చుకోవాలన్నారు.

మనం జపాను, జర్మనీ దేశాల నుండి మన దేశాన్ని గౌరవించటం నేర్చుకోవాలి. విద్యార్థులు యిప్పటి నుండే కలిసి మెలిసి పనిచేయటం, దేశాన్ని గౌరవించటం, దేశానికి సేవ చేయటం నేర్చుకోవాలి. బాహ్యజగత్తులో జరిగే యితర విషయాలను గురించిగూడా తెలుసుకోవాలి అని ఆయన పేర్కొన్నారు.

ప్రభుత్వం తెలివిగల విద్యార్థులకు కులమత వివక్షత లేకుండా ఉచిత విద్యా వేతనాలు లభించేటట్లు చూడాలనీ చదువుకోవాలనే కోరిక, తెలివి తేటలు కలవారు కూడా ఆర్థిక చిక్కులవల్ల తమ విద్యను కొనసాగించుకొనలేక పోతున్నారనీ యిటువంటివారు తాము ఉద్యోగముచేస్తూ అయినా విజ్ఞానతృష్ణ తీర్చుకోవటానికి ప్రతి పట్టణంలోను సాయం కళాశాలలను ఎక్కువగా స్థాపించాలని శ్రీపి. తిమ్మారెడ్డి అభిప్రాయం వెల్లడించారు.

"ఉద్యోగులు మనదేశాన్ని సౌభాగ్యవంతము చేయుటకై ప్రభుత్వంతో కలిసి కృషిచేయాలి. ప్రభుత్వమంటే మంత్రులు కాదు ప్రజలు. మంత్రులు ఉద్యోగుల సహాయం లేనిదే ఏ పనిని చేయలేరు. 'పిండికొద్దీరొట్టె' అన్నట్లు చేసిన పనికొద్దీ తిండి తినాలి, సోమరులకు తిండి తినటానికి అర్హతలేదు" అని వ్యవసాయమంత్రి తెలిపారు.

కార్యదర్శి వందన సమర్పణంతో సభ ముగిసింది. అనంతరము తేనీటి విందు జరిగింది.

—...

చిన్నపత్రికల సంపాదకుల సమస్యలు

విజయవాడ సమావేశంలో చర్చలు

విజయవాడ, సెప్టెం 12

విజయవాడ పత్రికా సంపాదకుల సంఘం సర్వసభ్య సమావేశం మొన్న ఇక్కడ అధ్యక్షులు శ్రీ తుర్లపాటి వెంకట కుటుంబరావుగారి అధ్యక్షతన జరిగింది. సంఘాన్ని, సంపాదకులను ఎదుర్కొంటున్న సమస్యలను గురించి, న్యూసుప్రింటును గురించి జరిగిన చర్చలలో శ్రీయుతులు టి. లక్ష్మీనారాయణ, జి. విశ్వనాథం, శ్రీనివాస చక్రవర్తి,వి.నాగేశ్వర్ గారలు పాల్గొన్నారు.

తరువాత ఈ క్రింది తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదించబడ్డాయి:

"కొన్ని ముఖ్యపట్టణాలలో వున్న పత్రికా ప్రతినిధులకు రైల్వే ఛార్జీల కన్సెషన్లు నిచ్చినందుకు రైల్వేశాఖను అభినందిస్తూ, కన్సెషన్లను రిజిస్టరు చేయబడిన పత్రికా సంపాదకులందరికీ లేదా వారి ప్రతినిధులుగా వెళ్ళే విలేఖర్లకు. సంపాదక వర్గాలలోని ఇతర సభ్యులకుకూడా యివ్వాలని కోరుతూ తీర్మానించడమైనది."

"తన హాస్య రచనలద్వారా ఆంధ్ర ప్రజానీకాన్ని నవ్వించిన "హాస్య బ్రహ్మ" శ్రీ భమిడిపాటి కామేశ్వరరావుగారి అస్తమయానికి ఈ సంఘం వారు తమ గాఢసంతాపాన్ని ప్రకటిస్తూ, వారి కుటుంబానికి సానుభూతి తెలుపుతూ, ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుతున్నారు."

K-16 B/W

కిర్లోస్కర్

(1888 లో స్థాపించబడినది)

యంత్రపు చెరుకు గానుగలు



కర్షకులు, తక్కువ ఖర్చుతో అతి త్వరలో అత్యధికంగా చెరుకు-రసమును తీయుటకు కిర్లోస్కర్ చెరుకు గానుగలనే ఎన్నుకొందురు. రోలర్లు, గేర్లు, బేరింగులు, మొదలైనట్టి ముఖ్యభాగము లన్నియు, సంవత్సరాల కొలదీ విరామంలేకుండా పనిచేయునట్లు ఎన్నికైన ఉక్కు, పోత ఇనుము, ఫిరంగి లోహములతో తయారు చేయబడినవి. ఎల్లవేళ లాగబడునట్టి గానుగలు మాత్రమే నిర్మించబడినవి.

కిర్లోస్కర్ బ్రదర్స్ లి., కిర్లోస్కర్ (సౌత్, సతారా జిల్లా)

ఆంధ్రప్రదేశ్ రాజధాని నగరములో సేల్స్ డివో ఆఫీసు :

మెసర్స్: కిర్లోస్కర్ బ్రదర్స్ లిమిటెడ్.

4-5, దుర్గాభవన్, 111, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్

పసందైన 18 వ వారము

రూప్‌కళా పిక్చర్స్ వారి

* పర్వరిష్ *

తా॥ రాజ్‌కపూర్, మాలాసిన్హా,

ప్యాలెస్ హైద్రాబాద్.

నేడు 3 ఆటలు:— 3-40, 6-30 మరియు 9-30 గం॥

మరియు న్యూమదన్- గుల్బర్గా

(Trupia) మ్యూజికల్ ఫిల్మ్ విడుదల

నేటి రాత్రి నేటి రాత్రి

(వారము రోజులు మాత్రమే)

మరువరాని మహత్తర చిత్రము

సరసువారి

"భలేరాముడు"

తా: నాగేశ్వరరావు, సావిత్రి, రేలంగి

ప్యారడైజ్ సికింద్రాబాద్.

నేడు 3 ఆటలు: 2-30, 6-0, 9-30 గం॥

[Cima] (రాజశ్రీ విడుదల)

8 వ విజయవంతమైన వారం

శ్రీ ప్రొడక్షన్స్

మంచి మనసుకు మంచి రోజులు

(తెలుగు)

తా॥ ఎన్. టి. రామారావు, రేలంగి, రమణమూర్తి, గిరిజ రాజసులోచన.

నేడు 3 ఆటలు :- 2-30, 6-00, మరియు 9-30 గం॥

సాగర్ హైద్రాబాదు. రాజేశ్వర్ సికింద్రాబాదు

మార్కండేయ వరంగల్. రమేష్ నిజామాబాద్.

(CIMA) రాజశ్రీ పిక్చర్స్

అద్భుతమైన 5 వ వారం

నగరములో అత్యుత్తమ చిత్రము

జార్ ప్రొడక్షన్స్ వారి

24 గంటలు

తా॥ ప్రేమ్‌నాథ్, షకీల, కె. యన్. సింగ్, మారుతి, షమ్మి, సీమి.

దర్శకత్వం: ద్వారక్ ఖోస్లా. సంగీతం: బిపిన్ బాబుల్.

లిబర్టి- హైద్రాబాద్.

నేడు 3 ఆటలు: 3-30, 6-30 మరియు 9-30 గం॥

(CIMA) రషీద్ మెహతా అండ్ కంపెనీ విడుదల.

4 వ సంయుక్త వారము

"ఏక్ హిరస్తా" "నయాదౌర్" చిత్ర నిర్మాతలు సమర్పించిన అత్యుత్తమ సాంఘిక చిత్రము

బి. ఆర్. ఫిలిమ్స్ వారి

* సాధన *

వైజయంతిమాల. సునీల్‌దత్, లీలాచట్నీస్, మన్‌మోహన్‌కృష్ణ. నిర్మాత, దర్శకుడు. బి. ఆర్. చోప్రా. రచన: పండిట్ ముఖరంశర్మ. సంగీతం: ఎన్. దత్తా. లిరిక్స్: సైఫ్,

దీపక్ - హైద్రాబాద్. అజంతా - సికింద్రాబాద్.

నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥

ప్రతి బుధవారము సా॥ 9-0 గం॥ మరియు ప్రతి ఆదివారము ఉ॥ 10-45 గం॥ లకు చిత్రపు కథను రేడియో సిలోన్‌నుంచి వినండి!

(Cima) ఉచిత ప్రవేశములు లేవు (ఆలిండియా ఫిలిమ్ కార్పొరేషన్ రిలీజ్)

అపురూపమైన అత్యుత్తమ వినోదము.

మీనాకుమారి: - నటనాకౌశలమును చూపిన మేటి చిత్రము.

కుటుంబములకు ఉత్తమ కథా వస్తువు.

తస్వీరిస్థాన్ వారి

సహార

తా॥ ఎమ్. రాజన్, రుల్‌దీప్‌కౌర్, భద్రప్రసాద్, కన్హయ్యలాల్, దేశిఖరాని.

సంగీతం: హేమంత్‌కుమార్. దర్శకత్వం: లేఖ్‌రాజ్‌భక్రి.

దిల్‌షాద్ హైద్రాబాద్. & మిసర్వా సికింద్రాబాద్.

నేడు, రేపు 4 ఆటలు :- 12-15, 3-15 6-30, 9-0 గం॥

నేడు, రేపు 3 ఆటలు: 3-5 6-5 9-30 గం॥

గమనిక :- మీనాకుమారితో సంప్రదించుటకు కు 100 మాటలకు మించని వ్యాసరచనలో పాల్గొనండి:

ఈ సర్క్యూటుకు రెండు ఉత్తమ బహుమతులు 1. పురుషులకు మరొకటి స్త్రీలకు అవకాశముగలదు.

మీ ఎంట్రీలను: మెసర్స్ దిల్‌షాద్ ప్రయివేట్ లిమిటెడ్, సుల్తాన్‌బజార్, హైద్రాబాదుకు పంపండి.

భారతదేశంలో పత్రికల స్థితి

తెలుగుపత్రికలసర్క్యులేషను నూటికి 28.9 వంతులు పెరుగుదల

న్యూఢిల్లీ, సెప్టెం 12

భారత దేశంలో వివిధ భాషలలో వెలువడే వార్తాపత్రికలు, ఇతర పత్రికల మొత్తం సర్క్యులేషను 1957 వ సంవత్సరంలో పెరిగింది. ఆంగ్ల పత్రికల సర్క్యులేషను నూటికి 0 9 వంతులు పెరిగారది. తెలుగుపత్రికలసర్క్యులేషన్ నూటికి 28 9 వంతులు, ఉర్దూ పత్రికల సర్క్యులేషను నూటికి 0 6 వంతులు పెరిగాయి. హిందీ పత్రికల సర్క్యులేషను నూటికి 8.8 వంతులు తగ్గింది. యితర భాషా పత్రికలలో యీక్రింది పత్రికల సర్క్యులేషను పెరిగింది:- అస్సామీస్ నూటికి 16.8 వంతులు, బెంగాలీ నూటికి 4.4 వంతులు, కన్నడం నూటికి 63 2 వంతులు, ఒరియా నూటికి 7 వంతులు. సంస్కృతం నూటికి 150 వంతులు, ఈక్రింది భాషా పత్రికల సర్క్యులేషను తగ్గింది:— గుజరాతీ నూటికి 12.9 వంతులు, మళయాళం నూటికి 17 7 వంతులు, మరాఠీ నూటికి 17 వంతులు, పంజాబీ నూటికి 16.1 వంతులు తమిళం నూటికి 10.8 వంతులు.

1957 వ సంవత్సరంలోని 2848 పత్రికల సర్క్యులేషన్ వివరాలు 1956 వ సంవత్సరంలోని 8059 పత్రికలకాలూకు సవరించిన సర్క్యులేషన్ వివరాలు ఆధారంగా పత్రికల రిజిస్ట్రారు కార్యాలయం తయారు చేసిన ద్వితీయ వార్షిక నివేదిక పై విషయాలను తెలుపుతున్నది.

1957 జనవరి నుంచి డిశంబరు31వ తేదీవరకూ గల కాలానికి రూపొందించిన ఈ వార్షిక నివేదికను కేంద్ర సమాచార రేడియో మంత్రి డాక్టర్ బి. వి. కేస్కర్ ఇటీవల లోకసభకునమర్పించారు. అందు ఆంధ్ర ప్రదేశ్‌లో పత్రికల స్థితిగతుల గూర్చి ఈదిగువవివరాలు కలవు.

1957 డిసెంబరు 31 నాటికి ఆంధ్ర ప్రదేశ్‌లో మొత్తంమీద 260 పత్రికలు ఉన్నట్లుతెలిసింది, వీటిలో 16దిన పత్రికలు, 76 వార పత్రికలు, 115 మాస పత్రికలు. 1957 లో 46 కొత్త పత్రికలు ప్రారంభం కాగా 5 పాతవి ప్రచురణ మానాయి. మానినఅయిదింటిలోమూ 3 తెలుగువి.

కొత్తగా ప్రారంభమయినవాటిలో 25 తెలుగువి. వీటిలో ఒక్కటి దిన పత్రిక, 5 వారపత్రికలు, 16 మాస పత్రికలు ఇవి కాగా 6 ఇంగ్లీషుపత్రికలు, 5 ఉర్దూ పత్రికలు, ఒక హిందీ పత్రికకూడా ఆరంభమయిన వాటిలో ఉన్నాయి.

1956 అ ఖ రి ఆంధ్ర ప్రదేశ్‌లో మొత్తంమీద 101 పత్రికల గురించి విశదమయిన సమాచారం సేకరించడం జరిగింది. ఇవి కాక మరియొక 78 పత్రికలు ఉన్నాయని తెలిసింది కాని అయితే వీటిని గురించిన వివరాలు మాత్రం అత్యంతకాలేదు. అటువంటి వాటిని గురించి కూడా అనేక విధాలుగా సమాచారం సేకరించి తత్ఫలితంగానే పత్రికల జాబితా తయారు అయింది ఇంకా 32 పత్రికల గురించి సమాచారం దొరకనే లేదు.

116 పత్రికల గురించి అందిన సమాచారం ప్రకారం వీటి అన్నింటికి 3.05 లక్షల సర్క్యులేషను ఉన్నట్టు తెలుస్తుంది. వీటిలో తెలుగు పత్రికల సర్క్యులేషను 1.66 లక్ష, ఇంగ్లీషు 11806, ఉర్దూ 16292, హిందీ 7328.

పండిట్ పంత్ 71 వ జన్మదినోత్సవం

న్యూఢిల్లీ, సెప్టెం 11

కేంద్ర హోంమంత్రి శ్రీ గోవింద వల్లభ్ పంత్ 71వ జన్మదినోత్సవం సందర్భంగా నిన్న రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్, ప్రధానిజవహర్లాల్, ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, కేంద్ర మంత్రులు, ఎం.పి.లు ఆయన మిత్రులు ఆయన యింటికివెళ్ళి అభినందనలు తెలిపారు.

ఢిల్లీపౌరులు పంత్‌ను అభినందించడానికి ఏర్పాటు చేసిన సభలో వలుపురు ఆయనను అభినందించారు. ప్రధాని నెహ్రూ ఒక సందేశంలో పంత్ దేశానికి, ప్రజలకు చేసిన సేవల్ని ప్రశంసించారు.

ప్రెసిడెంట్
ఫౌన్ టెన్ పెన్

లంచం పుచ్చుకుంటుండగా పట్టుబడిన6గురు ప్రభుత్వోద్యోగులు

ప్రత్యేక పోలీసు విభాగంవారి జులై నివేదిక

న్యూఢిల్లీ, సెప్టెం 12

ఈవేడు జులైలో రైల్వేశాఖకుచెందిన 5 గురు ఉద్యోగులతో సహా మొత్తం 6 గురు ప్రభుత్వోద్యోగులను లంచం పుచ్చుకుంటుండగా పట్టుకోడం జరిగింది

మరో 21 మంది గెజిటెడ్ ఉద్యోగులు, 27 మంది నాన్ గెజిటెడు ఉద్యోగుల కేసులను అనువైన చర్య తీసుకోవలసిందిగా కోరుతూ ఆయాడిపార్టుమెంటులకు నివేదించడమైంది.

జులైలో 93 మంది ప్రభుత్వోద్యోగులపై బహిరంగ విచారణ ప్రారంభించారు. వీరిలో 5 గురు రైల్వేశాఖకుచెందిన గెజిటెడ్ ఆఫీసర్లు, 4 గురు సెంట్రలు పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటుకు చెందిన గెజిటెడ్ ఆఫీసర్లుసైన్యం, విద్యాశాఖ, కార్మిక ఉద్యోగ కల్పన మంత్రిత్వ శాఖకు చెందిన గెజిటెడ్ ఆఫీసర్లు 6 గురు (ఒక్కొక్క శాఖకు ఇద్దరేసి చొప్పున), కస్టమ్సు శాఖకు చెందిన ఒక గెజిటెడ్ ఆఫీసరు, తపాలా శాఖకు చెందిన ఒక గెజిటెడ్ ఆఫీసరు, మొత్తం 17 మంది గెజిటెడ్ ఆఫీసర్లు ఉన్నారు.

కోర్టువారు 6 గురు ప్రభుత్వోద్యోగులకు, 17 మంది ప్రైవేటు వ్యక్తులకు శిక్షలు విధించినట్లు ప్రత్యేక పోలీసు విభాగం వారు తమ నివేదికలో పేర్కొన్నారు. 13 గురికి కఠిన శిక్ష, 8 మందికి సాధారణ శిక్ష విధించారు. మరో ఇద్దరికిజరిమానావడింది. ఒక కాంట్రాక్టర్ల కంపెనీని లంచం యివ్వవలసిందిగా కోరినందుకు ఒక గెజిటెడ్ ఆఫీసరుకు ఏడాది కఠినశిక్ష విధించారు.

నాలుగు కేసులలో చిక్కుపడ్డ ఒక బొంబాయి వ్యాపారస్థునికి ఒక్కొక్క కేసులో ఒక్కొక్క రోజు చొప్పున సాధారణశిక్ష, 5,600 రూ.ల జరిమానా పడింది. విద్యుత్సామగ్రిని యితర వస్తువులను దిగుమతి చేసుకోడానికై అక్రమంగా లైసెన్సులు సంపాదించినందుకుగాను ఆయనకు ఈశిక్ష, జరిమానావడ్డాయి.

21 మంది ప్రభుత్వోద్యోగులను డిపార్టుమెంటు ద్వారా శిక్షించడమైనది. ఇందులో ఇద్దరు ఉద్యోగులను (ఒకరు గెజిటెడ్, మరొకరు నాన్ గెజిటెడ్) బర్తరపు చేయడం అయింది. మరోముగ్గురు గెజిటెడ్ ఆఫీసర్లను అభిశంసించడం అయింది.

ఇద్దరు నాన్ గెజిటెడుఉద్యోగులను ఉద్యోగంనుండితొలగించడంఅయింది. ఒకని సర్వీసును రద్దు చేశారు; 6 గురి విషయంలో ఇంక్రిమెంట్లను నిలుపుదల చేయడంగాని ప్రమోషన్లను ఆపుచేయడముగాని జరిగి మరో 6గురిని ఇతర విధాల శిక్షించడం అయింది.

జులైలో 33 కేసుల్లో దర్యాప్తులు ముగించి, ప్రాసిక్యూషన్లు ప్రారంభించడం అయింది. వీరిలో ఒక గెజిటెడ్ ఆఫీసరు, 22 మంది నాన్ గెజిటెడు ఉద్యోగులు ఉన్నారు. లంచగొండితనం, అవినీతి, వంచన, విశ్వాసద్రోహంవంటి నేరాలకు పాల్పడ్డారనే కారణంతో వారిపై అభియోగాలు తేవడం అయింది.

శ్రీ రవీంద్ర గ్రంథాలయం

కాయంపేట, సెప్టెం 12

గత శుక్రవారం సాయంత్రం గం॥ 7-30 లకు గ్రంథాలయ "పంచమ" ఎన్నికలు జరిగినవి. సర్వ సభ్య సమావేశము జరిగి దాదాపు 60 మంది సభ్యులు సభకు హాజరైరి. శ్రీబాద్ని కైలాసముగారు సభకు అధ్యక్షత వహించిరి.

శ్రీ మామిడి రమాకాంతంగారు అధ్యక్షుడుగా ఏకగ్రీవా మోదముతో ఎన్నుకోబడిరి. కార్యవర్గం ఈ క్రింది ధంగా ఏర్పడెను:

ఉపాధ్యక్షులు: శింగిరికొండ వెంకట నారాయణ, కుసుమస్వామి, కోశాధ్యక్షుడు : కానని కైలాసం, గౌరవ కార్యదర్శి : శ్రీ పామ ఉప్పలయ్య, సహాయ కార్యదర్శులు : మామిడి రామలింగము, కానని వెంకటమల్లు. సభ్యులు : వలువదాసు వెంకట మల్లయ్య, గూడ అయోధ్య రామయ్య, పామల వీరేశం, కన్నం రాజమౌళి, వంగల రాజము, గుంటి సుదర్శనం, ఆడెపు రామన్న, మంతి దశరథము, పొరుడ్ల బుచ్చయ్య, భాండాగారి వెంకట పుల్లయ్య.

ఎన్నికల ముందు కార్యదర్శి పామల ఉప్పలయ్యగారిచే గత సంవత్సరం నివేదిక చదువబడెను.

తూర్పు గోదావరి జిల్లా అమలాపురం తాలూకా చెయ్యేరు, గున్నేపల్లి పంచాయతీ అధ్యక్షుడు శ్రీ గోలకోటి రామచంద్రమూర్తి గారిని 1-9-58 నుండి పదవి నుంచి తొలగిస్తూ స్థానిక పరిపాలనశాఖ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఉత్తర్వు చేశారు.

ఆహార సరుకులకు గరిష్ఠ ధరలు

ఆర్డినెన్స్ తేవడానికి పశ్చిమబెంగాల్ ప్రభుత్వ యోచన

కలకత్తా, సెప్టెం 12

ఆహార సరుకుల గరిష్ఠ ధరల నిర్ణయిస్తూ పశ్చిమబెంగాల్ ప్రభుత్వం ఒక ఆర్డినెన్స్‌ను అమలు జరుపనిర్ణయించినది. ఈ సందర్భంలో కేంద్రంతో సంప్రదించినది గూడా పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి డాక్టరు బి సి. రాయ్ కేంద్ర ఆహారమంత్రి ఎ. పి జైన్‌తో సంప్రదించారు. నేటి ఉదయం ఈఆర్డినెన్స్ క్రిందికి బియ్యం, పప్పు, పిల్లల ఆహారం, తినుబండారాలు రాగలవని తెలుస్తున్నది.

జవుళి పరిశ్రమకు పరపతి సౌకర్యాలు

న్యూఢిల్లీ, సెప్టెం 12

పి లైన అన్ని సందర్భాలలోను శాకట్టు ప్రమాణాన్ని నూటికి 25 వంతుల నుంచి నూటికి 18 వంతులకు తగ్గించి, జవుళి మిల్లులకు అదనపు పరపతిని కల్పించడానికి స్టేటుబ్యాంకు షెడ్యూల్డు బ్యాంకులు అంగీకరించాయని వాణిజ్య మంత్రి శ్రీ నిత్యానంద కనుంగో లోకసభలో శ్రీ దమనీ ప్రశ్నకు జవాబుగా చెప్పారు.

జవుళి మిల్లులలో బట్టలు నిల్వఉండిపోతున్నందున జవుళి పరిశ్రమ చిక్కులకు లోనవుతున్నదనీ, గనుక ఋణాలు బయానాలు యిచ్చేటప్పుడు పుచ్చుకొనే శాకట్టు ప్రమాణాన్ని తగ్గించవలసిందనీ, బ్యాంకులను కోరడం అయిందని ఆయన తెలియచేశారు. మిల్లులు ముఖ్యంగా లోశట్టు ప్రాంతాలలోని మిల్లులకు ఈ ఏర్పాటు చాలా లాభదాయకంగాఉందని అన్నారు.

గవర్నమెంటు ప్రాక్టీసింగ్ ఉన్నత పాఠశాల విద్యార్థి సంఘ ప్రారంభోత్సవం

హైదరాబాదు, సెప్టెం 12

గవర్నమెంటు ప్రాక్టీసింగు ఉన్నత పాఠశాల-ఖైరతాబాదులో విద్యార్థి సంఘ ప్రారంభోత్సవము 9-9-58 నాటి సాయంకాలం జరిగింది అన్వర్ ఉలూమ్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ యస్ అలీ అక్బరుగారు ప్రారంభోత్సవము గావించిరి. ప్రధానోపాధ్యాయులు శ్రీ సరఫరాజ్ అలీగారు ఆహ్వాన సందేశము నిచ్చిరి. అధ్యక్షుల వారివలన పుష్పమాలాలంకృతులైన కార్యదర్శి: శ్రీడి. మధుసూదన్ గారు, సహాయ కార్యదర్శి : శ్రీ ఇసాక్ అలీబేగ్ గారు ఉపన్యసించిరి. ఆహూతులైన కవివరేణ్యులు శ్రీ దాశరథి గారు విద్యార్థులకు తమ సందేశము నిచ్చిరి. ఉర్దూ పండితులు శ్రీ ఖైరాత్ నదీమ్‌గారు విద్యార్థుల నాశీర్వదించి కవితా గానముచేసిరి అధ్యక్షులగు శ్రీ అలీ అక్బరుగారు విద్యార్థిసంఘ కార్యాలయ గదిని తెరచి ఆ గదిని అలంకరించిన విద్యార్థులను మెచ్చుకొనిరి. శ్రీడి. మధుసూదన్ గారు తమ పాఠశాలా సంచికను అధ్యక్షులవారికి బహూకరించిరి. కార్యదర్శి వందన సమర్పణతో సభజయప్రదంగా ముగిసింది.

పంచభాషా కవిసమ్మేళనము

హైదరాబాద్, సెప్టెం 12

హైదరాబాదు హిందీప్రేమి మండలి పక్షాన యీనెల 21వ తేదీ ఆదివారం సాయంత్రం గం. 6-30 లకు దక్షిణ భారత హిందీప్రచారసభ-ఆంధ్ర (ఖైరతాబాదు)కార్యాలయంలో పంచభాషా కవిసమ్మేళనము జరుగును. శ్రీ దాశరథి అధ్యక్షత వహింతురు. హిందీ, ఉరుదు, తెలుగు, కన్నడం, మరాఠీ భాషలలోని ప్రముఖ కవులు ఈ కవిసమ్మేళనములో పాల్గొనెదరు.

కార్మికశిక్షణ చర్యల ట్రిబ్యునల్ నిబంధనావళి

హైదరాబాద్, సెప్టెం 12

1958 సం॥పు॥ ఆంధ్ర సివిల్ సర్వీసుల-క్రమశిక్షణ చర్య ట్రిబ్యునల్—నిబంధనలలోని 8వ నిబంధనలోని-బి-ఉపనిబంధన తర్వాత మరొక ప్రొవిసో చేర్చబడింది. దీని ప్రకారం ట్రిబ్యునల్ తీర్పుతో పూర్తిగాగానీ, కొంత భాగంతోగానీ ప్రభుత్వం ఏకీభవించని యెడల, దానిని సకారణంగా ట్రిబ్యునల్‌కు తెలిపి, ఉత్తర్వులు యిచ్చేలోగా తిరిగి కుదరకపోతే, భిన్నాభిప్రాయాలకు కారణమైన అంశాలను, వాటికిగల ఆధారాలను నేరంమోపిన వ్యక్తికి కూడా తెలియపరుస్తారు ఈ సందర్భంలో ఆయన ఏదైనా విజ్ఞప్తి చేయదలచుకుంటే తుది ఉత్తరువు జారీ చేసేలోగా ప్రభుత్వం దానిని కూడా పరిశీలిస్తుంది.

శాఖపట్టణం పోర్టు కళాసీలవి యూనియన్ రిజిస్ట్రేషన్ రద్దు చేయబడింది.

వైజ్ఞానిక చలనచిత్రాల ప్రపంచ మహాసభ

అంతర్జాతీయ సులభ విజ్ఞాన చలనచిత్రోత్సవం

మాస్కో, సెప్టెంబరు 12

సెప్టెంబరు 10వ తేదీన మాస్కోలో ప్రారంభమైన వైజ్ఞానిక చలనచిత్రాల గూర్చిన 12 వ అంతర్జాతీయ మహాసభలో, యూరప్ ఆసియా అమెరికా ఆఫ్రికాలకు చెందిన 24 దేశాల నుండి 141 మంది ప్రతినిధులూ, పరిశీలకులూ పాల్గొంటున్నారు.

దీనితోబాటు అంతర్జాతీయ సులభ విజ్ఞాన చలన చిత్రోత్సవంకూడా జర్గుతూంది ఇందులో పాల్గొంటున్న ప్రతి దేశమూ గడచిన 18 మాసాలలోనూ తయారైన సులభ విజ్ఞాన చిత్రాలను సుమారు 2 గంటలపాటు ప్రదర్శించవచ్చును; శాస్త్ర విజ్ఞాన పరిశోధనా చిత్రాలను 40 నిముషాలసాటు ప్రదర్శించవచ్చును. పది ఉత్తమ చిత్రాలకు యోగ్యతాపత్రాలుయివ్వబడతాయి.

అంతే కాకుండా, ఉత్తమ డైరెక్టరుకూ, ఉత్తమ ఛాయాగ్రాహకునకూ ఉత్తమ స్క్రిప్టుకూ, ఉత్తమ కామెంటరికి యోగ్యతాపత్రాలివ్వబడతాయి. సోవియట్ సాంస్కృతిక మంత్రిత్వశాఖ, సోవియట్ చిత్రనిర్మాతల సంఘమూ, యీ ఉత్సవంలో ప్రదర్శించబడిన ఉత్తమ విదేశ చిత్రానికి ఒక ప్రత్యేక యోగ్యతాపత్రమూ, డబ్బు రూపంలో బహుమతీ యిస్తాయి. అప్పుడే 80 వివిధసాంకేతిక, వైజ్ఞానిక చిత్రాలు వుత్సవానికి వచ్చాయి. సోవియట్ దేశం నాలుగు చిత్రాలను ప్రదర్శిస్తుంది.

మూడు జనరల్ ఎసెంబ్లీ సమావేశాలు, పరిశోధన, విద్యా, సులభ విజ్ఞాన చిత్రాలగూర్చి మూడు స్థాయి సంఘాల సమావేశాలు జరుగుతాయి. శాస్త్రీయ పరిశోధనకై సినిమాటోగ్రఫీని ఉపయోగించడం గురించి సోవియట్, ఫ్రెంచి తదితరఫిల్మునిర్మాతల పది నివేదికలను అవి చర్చిస్తాయి

పంచాయతీ అధ్యక్షుల తొలగింపు

హైద్రాబాద్, సెప్టెం 12

గుంటూరు తాలూకా ఆత్మకూరు పంచాయితీ అధ్యక్షుడు శ్రీ బొమ్మునాగిరెడ్డిగారిని 12-9-58 నుండి పదవి నుండి తొలగిస్తూ స్థానికపరిపాలనశాఖ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఉత్తర్వు చేశారు తూర్పుగోదావరి జిల్లా అమలాపురం తాలూకా అల్లవరం పంచాయతీ అధ్యక్షుడు శ్రీ వై. రామదాసుగారిని కూడా తొలగిస్తూ యిటువంటి ఉత్తరువే జారీ అయింది.

సహకార్యాధ్యక్షులారా!

గుజ్జా బుచ్చయ్యగారి
వెంకటేశం కమిషన్ ఏజంటు
టెలిఫోన్ నెం. 4941
హైద్రాబాదు, సెప్టెంబరు 11

120- కేజీల. వల్లాఒక్కంటికి		
దొడ్డుబియ్యం	54-8-0	58--0
పెంబర్లు కొ॥	57-8-0	61-4-0
పొంబర్లు కొ॥	67-8-0	71-0-0
మూకలు	34-0-0	44-0-0
వరంగల్ పొగ॥	69-0-0	72-8-0
కందులు పెద్దవి	60-0-0	61-0-0
కందులు చిన్నవి	56-0-0	58-0-0
మినుములు	51-0-0	51-8-0
పెసగలు	58--0-0	58-8-0
శెల్లం	45-0-0	59-0-0
పెసర్లు	58-10-0	64 8-0
శెల్లతొన్నలు	41-8-0	42-4-0
పచ్చ తొన్నలు	39-0-0	39-8-0
మిరపకాయలు	155-0-0	220-0-0
నమపు	54-0-0	58-0-0
పల్లిగడ్డ కొ॥	18-0-0	23-0-0
చింతపండు కొ॥	53-0-0	65 0-0
నల్లపులువలు	88-0-0	89-0-0
శెల్లనువ్వులు	100-0-0	112-0-0
నద్దలు		40-0-0
తోధన్ శక్కర (సం॥18)		105-12-0
పెద్దకందిపప్పు	80-0-0	85-0-0
చిన్నకందిపప్పు	75-0-0	78-0-0
పెసగపప్పు	69-0-	70-0-0
పెసరపప్పు	68-0-0	70-0-0
మినుపపప్పు		71-0-0
లంకపిండి		70-0-0
ఆముదాలు		65-10-0
12 కేజీల మణుగు		
అల్లం	7-8-0	8-8-0
యెల్లిగడ్డ	11-8-0	12-0-0
పల్కుమూటె		18-8-0
ఆముగడ్డలు		5-0-0

ఈప్రకారము యీరోజు అయిన ధరలు వ్రాయించినాము గిట్టిన సరుకులు పంపవచ్చును. తెప్పించుకోవచ్చును.

వెండి, బంగారు ధరలు
సముద్రాల రాఘవులుగారి
చంద్రయ్య దుకాణం.
సిద్దంబర్ బజార్, ఫోన్. నెం- 4890
హైద్రాబాదు, సెప్టెంబరు 5

బంగారం	106-12-0
అశోక చీపులు	107-4-0
వరను	72-0-0
వెండి తు.100కి.	188-8-0
చిల్లరతు. 1 కి.	1-18-9

ఇండియా మూడవ ప్రణాళిక

రచనకు పథకాలు 1960వరకు తయారుకాగలవని భారత ఆర్థిక మంత్రి

న్యూయార్క్, సెప్టెం 12

భారతదేశపు మూడవ పంచవర్ష ప్రణాళికకై 1960 వరకు పథకాల రచన పూర్తి కాగలదనిఇక్కడ పత్రికా విలేఖరులకు మొరార్జీ దేశాయి తెలిపారు.

రెండవ పంచవర్షప్రణాళిక పూర్తి కావడానికి ఇంకా పది లక్షల డాలర్లు అవసరమని ఈ కొరత పూడ్చబడగలదన్న ఆశాభావాన్ని వ్యక్తం చేస్తూ యునైటెడ్ స్టేట్సు బ్రిటన్ తదితర మిత్రదేశాలు ఇండియాకు చేస్తున్న సహాయాన్ని పేర్కొన్నారు.

"ఈ సంవత్సరాంతం వరకు జర్మనీ సహాయంతో నిర్మింపబడుచున్న రూర్‌కేలా ఉక్కు కర్మాగారం పూర్తి కాగలదు. రష్యన్‌లు నిర్మిస్తున్న భిలాయ్ ఉక్కు కర్మాగారం గూడ 1959 మార్చి వరకు పూర్తి అవుతుంది. బ్రిటిష్‌వారు దుర్గాపూర్‌లో నిర్మిస్తున్న ఉక్కు ఫ్యాక్టరీ మరికొన్ని నెలల్లో పూర్తి అవుతుంది. భారత దేశపు భూగర్భ తైల సంపదను కనుగొనేందుకు ఇండియా వాల్టర్ లెవీని ఆహ్వానించినది. ఇండియా "కాంగ్రెస్ పార్టీ లో ఎట్టి చీలికలు లేవు" అని మొరార్జీదేశాయి వివరించారు.

వరంగల్ జిల్లాలో కాంగ్రెసు

వరంగల్లు, సెప్టెం 12

ఈనెల 6, 7, 8 తేదీలందు జిల్లా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ వి పూరి లక్ష్మారెడ్డి ఎమ్. ఎల్. సి. గారి స్వగృహంలో శ్రీ నూకల రామచంద్రారెడ్డి ప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శి అధ్యక్షతన కాంగ్రెసు కార్యకర్తలు, ప్రముఖులు సమావేశమయి ముఖ్యంగా వరంగల్ జిల్లాలో నానాటికి క్షీణిస్తున్న కాంగ్రెసును పటిష్ఠం చేయుటకు వలసిన చర్యలను తీసుకొనుటకు సమాలోచనల జరిపారు. ఇందు ఈ క్రింది ప్రముఖులు పాల్గొన్నారు: శ్రీయుతులు ఏపూరి లక్ష్మారెడ్డి ఎమ్. ఎల్. సి. కటంగూరు కేశవరెడ్డి ఎమ్.ఎల్.ఎ. శింగంసిద్దారెడ్డి ఎమ్. ఎల్. సి. తాటికొండ రాఘవరెడ్డి (ఘనపురం) చింతకుంట్ల రంగారెడ్డి మల్లికుదురు అగారెడ్డి, ముసుకుమల్లారెడ్డి, పింగిలి ధర్మారెడ్డి, (పర్కాల) కోరిపెల్లి గోపాలరెడ్డి (హుజూరాబాదు), వెంకటప్పారెడ్డి, నర్సింహారెడ్డి బి. ఎ. ఎల్. ఎల్. బి, (మంథెన) గూడూరు చిన్నకేశవరెడ్డి (హుజూరాబాద్), కుందూరు అగారెడ్డి,పుట్టళివ్వారెడ్డి, సి.రంగారెడ్డి, (అశోక్ ట్రేడింగ్ కంపెని) శ్రీ ఎర్రబెల్లి వెంకట్రామ నరసయ్య ఎమ్. ఎల్. ఎ

ప్రకటన

వరంగల్ కో- ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటి లిమిటెడ్ యొక్క సాధారణ మహాసభ 21 సెప్టెంబరు 1958 మధ్యాహ్నం 2 గంటలకు సొసైటి అధ్యక్షులు శ్రీ బి. రంగనాయకులగారి అధ్యక్షతన గ్రేన్ మార్కెట్ కమిటి హాలులో జరుగును. వాటాదారులందరూ సకాలమునకు విచ్చేసి మహాసభను విజయవంత మొనర్చప్రార్థన.

ఎజండా:

1. 1957-58 వ వార్షిక నివేదిక, ఆమోదము.
2. 1958-59 వ సంవత్సరపు బడ్జెటును ఆమోదించుట
3. సంఘ నియమావళి (10) ప్రకారము కార్యవర్గపు సభ్యుల యొక్క సిటింగ్ చార్జీలు, ప్రయాణపు అలవెన్సులు దినభత్యముల నిర్ణయించుట.
4. కార్యవర్గపు సభ్యుల నెన్నుకొనుట.
5. అధ్యక్షుల వారి అనుమతితో ఇతర విషయములు.

ఇట్లు
కార్యవర్గ సభ్యుల అనుమతితో
బారు తిరుమలరావు
కార్యదర్శి
వరంగల్, 10-9-1958 వరంగల్ కో- ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటి లిమిటెడ్ వరంగల్.

నేటి రాత్రి నేటి రాత్రి
ఎ. వి. ఎమ్. వారి
* భాభి *
(హిందీ)
తా: బాల్‌రాజ్‌సహాని, పండరీబాయ్, శ్యామ, నంద, అగ.
ప్రతిరోజు 3 ఆటలు: 3-00, 6-15, 9-30 గం॥
అలంకార్ సికింద్రాబాదు.
(Bahar

స్నేహపూర్వక ఆదరణ...
మీ స్నేహితాన్ని చిరార్థముగా చేయటానికి ఒక అపూర్వమైన బహుమానం!
మంగారాం వారి.
జె.బి. గ్లూకోస్ బిస్కెట్లు

జె.బి.మంగారాం & కో.,
గ్వాలియర్ — హైద్రాబాద్. ఎ.పి.

నేటి రాత్రి నేటి రాత్రి

ప్రతి ఆట, ప్రతి థియేటరు ప్రేక్షకులతో నిండిపోవుచున్నది
భాగ్యము బీదత్వము, ప్రేమ విరహము, స్వార్థము, త్యాగము సంతోషము విషాదము అన్నియు యీ చిత్రములో చూపబడినవి.
ప్రతివారు తప్పక చూడవలసిన ఉత్తమగాథ.
పుష్ప పిక్చర్స్ వారి సాంఘిక చిత్రం
ఘర్ సంసార్
తా॥ నర్గిస్, బాల్‌రాజ్ సహానీ, రాజేంద్ర కుమార్, కుమ్కుమ్. షమ్మి. బేబి దేవికా, జానివాకర్.
నిర్మాత: ఎ. ఎ. నదియద్ వాల. దర్శకత్వం: వి. యం. వ్యాస్. సంగీతం: రవి.
-: ఒకే పర్యాయము :-
అశోక్ - హైద్రాబాద్. & మనోహర్ - సికింద్రాబాద్.
నేడు 3 ఆటలు: 3-15, 6-15, 9-30 గం॥
విజయ 8 థీ క్.
(Trupix)

విజయవంతమైన 10 వ సంయుక్త వారము
దినదినము ప్రఖ్యాతిగాంచుచున్నది. ఉత్తమ సంగీతమయ చిత్రము.

బాంబె ఫిలిమ్స్ వారి
యహూది
తా॥ సోహరాబ్ మోడి, దిలీప్‌కుమార్, మీనాకుమారి, నిగార్, నజీర్ హుసేన్, అన్వర్, కక్కు & కమలాలక్ష్మణ్.
నిర్మాత: సావక్ బి. వాచ. దర్శకత్వం: బిమల్ రాయ్. సంగీతం: శంకర్ జైకిషన్.
రాయల్- హైద్రాబాద్. & చిత్రా- సికింద్రాబాద్.
(Trupix) ప్రతిరోజు 3 ఆటలు :- 3-30; 6-30 మరియు 9-30 గంటలకు. (శ్రీ సినీ కార్పొరేషన్ విడుదల)

Edited Printed and Published by N. Narotham Reddy M. A for the Golkonda Publication Ltd at the Golkonda Patrika Press Hyderabad (A.P.)